# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 100 శుక్రవారం 02 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## 2000 రూపాయల నోటు మార్పిడిపై సుప్రీంకోర్టులో కీలక పరిణామం

**మూడు రోజుల్లోనే రూ.50,000 కోట్ల విలువైన 2 వేల నోట్ల మార్పిడి**

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



భారతీయ రిజర్వు బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్ రూ. 2,000 నోట్ల మార్పిడికి అనుసరిస్తున్న విధానాన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేసే ప్రయత్నం జరిగింది. ఎటువంటి గుర్తింపు పత్రాల అవసరం లేకుండానే ఈ నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు మే 29న తోసిపుచ్చింది. దీనిపై పిటిషనర్ సర్వోన్నత న్యాయస్థానంలో అపీలు చేశారు. మూడు రోజుల్లోనే రూ. 50,000 కోట్ల విలువైన నోట్లను మార్చుకున్నారని, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకుంటున్నారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. అయినప్పటికీ ఈ అపీలుపై అత్యవసర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ సుప్రీంకోర్టు లో ఈ అపీలును దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. ఐడీ ప్రూఫ్ లేకుండా రూ. 2000 నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పించడం

02

## మణిపూర్ అల్లర్ల విచారణపై రిటైర్డ్ జడ్జి విచారణ



**ఇంఫాల్:**

మే 3వ తేదీ నుంచి మణిపూర్ అట్టుడుకుతోంది. గిరిజన, గిరిజనేతర వర్గాల మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రం పోలీసులు, భద్రతా బలగాల నిఘాలో ఉంది. ఎక్కడా మళ్లీ అల్లర్లు జరగకుండా జాగ్రత్త పడుతున్నారు పోలీసులు. అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటనకు వెళ్లి అక్కడి అధికారులతో కీలక సమావేశాలు నిర్వహించారు. పరిస్థితులు సమీక్షించారు. ఈ క్రమంలోనే

02



## ఉద్యమసారధి నుంచి ప్రభుత్వ అధినేతగా

**తెలంగాణ ప్రస్థానంలో కేసీఆర్**

**ప్రజా తపన ,హైదరాబాద్:**

కొట్లాడి సాధించిన ప్రత్యేక రాష్ట్రం.. పదేళ్లలో అభివృద్ధి అడుగులు వేసింది. విద్యుత్ కొరత, నీటి సమస్య, నిరుద్యోగం నుంచి పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ మారింది తెలంగాణ. తెలంగాణ తెచ్చుడో… కేసీఆర్ సచ్చుడో అంటూ ఆమరణ దీక్ష చేపట్టి… ప్రత్యేక రాష్ట్రం సాధించారు. నీళ్లు, నిధులు, నియామకాలు, మా పాలన మాకేనని ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమంలో ఎందురో అమరులయ్యారు. సహాయ నిరాకరణ, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్… ఇలా ప్రతి కార్యక్రమంలో తెలంగాణ ఆకాంక్షను వెలుగెత్తి చాటారు. అంతిమంగా రాష్ట్రం సాధించి పదో వసంతంలోకి అడుగు పెడుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావ వేడుకలను 21 రోజుల పాటు నిర్వహిస్తోంది. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు

02

## తయారీ రంగంలో భారత్ నెంబర్ వన్

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ప్రపంచ తయారీ రంగంలో భారత్ సరికొత్త మైలురాయిని చేరింది. “గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్”గా మారాలన్న భారత ప్రభుత్వ సంకల్పం నెరవేరుతోంది. ప్రపంచంలోనే అత్యంత చవకైన/తక్కువ తయారీ వ్యయం ఉన్న దేశాల్లో భారత్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. చైనా, వియత్నాం లాంటి ఘనాపాఠీలను దాటుకుని భారత్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ది వరల్డ్ ర్యాంకింగ్ ఈ రిపోర్ట్‌ను రిలీజ్ చేసింది. కొత్త డేటా ప్రకారం, 2023 సంవత్సరంలో, తయారీ పరంగా భారతదేశం 100కు 100 శాతం స్కోర్ చేసింది. గత ఏడాది అమెరికా మీడియా కూడా ఒక సర్వే రిపోర్ట్ రిలీజ్ చేసింది. తయారీ రంగంలో చైనా, వియత్నాం దేశాలు ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, ప్రపంచ దేశాలతో పోలిస్తే తయారీ వ్యయం భారత్‌లోనే అతి తక్కువని ఆ రిపోర్ట్‌లో వెల్లడించింది. గతంలో, ఓఔఅలు తమ ప్లాంటును విదేశాల్లో ఏర్పాటు

02

## కర్ణాటక మ్యానిఫెస్టో… టీడీపీ కట్, కాపీ, పేస్ట్

**టీడీపీపై జగన్ తీవ్ర వ్యాఖ్యలు**

**కర్నూలు:**

ఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టో ప్రజల కష్టాలు, అవసరాల నుంచి పుడితే టీడీపీ మేనిఫెస్టో కర్ణాటకలో పుట్టిందన్నారు ఏపీ సీఎం జగన్. అక్కడ విజయం కోసం రెండు పార్టీలు ఇచ్చిన హామీలతో బిస్మిల్లా బాత్ వండేశారని ఎద్దేవా చేశారు. ఆయనకు తెలిసిన మోసాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. ఆయన చేసిన ప్రకటనలు చూస్తే మారీచుడు, పూతన


02



## ఢిల్లీ లిక్కర్ కేసులో బిగ్ ట్విస్ట్

**ఆప్రూవర్‌గా మారిన అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డి**

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ఢిల్లీ మద్యం కుంభకోణంలో నిందితుడు, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రా రెడ్డి ఆప్రూవర్‌గా మారారు. సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈ మేరకు ఆయన అభ్యర్ధన దాఖలు చేశారు. శరత్ చంద్రారెడ్డి అభ్యర్థనకు కోర్టు సైతం అనుమతి ఇచ్చింది. ఇప్పటికే కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు అప్రూవర్‌గా మారారు. గత ఏడాది నవంబర్‌లో అరెస్ట్ అయిన శరత్ చంద్రారెడ్డి ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. కాగా తాను అప్రూవర్‌గా మారేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును ఆయన నేడు కోరారు. శరత్ చంద్రా రెడ్డి అప్రూవర్‌గా మారనున్నారంటూ వార్తలు ఇప్పటికే వచ్చాయి. ఈ

02

## ఫాదర్ కొలంబో కల ఇప్పటికి నెరవేరింది

**వరంగల్ :**

హన్మకొండలో నిర్మించిన ఫాదర్ కొలంబో వైద్య కళాశాలను మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, అరూరి రమేష్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఫాదర్



02

# అవసరమైతే ఇండిపెండెంట్ గా పోటీ

**విజయవాడ :**

టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఇండిపెండెంట్ గా గెలుస్తానేమో? అంటూ మనసులో మాట బయటపెట్టారు. ఏ పిట్టల దొరకు టికెట్ ఇచ్చినా తనకు ఇబ్బంది లేదన్నారు.టీడీపీలో ఎంపీ కేశినేని నాని వ్యవహారం పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఒకవైపు వైసీపీ, టీడీపీ మధ్య పెద్ద యుద్ధమే జరుగుతుంటే... కేశినేని నాని వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో అటు అధిష్ఠానం, ఇటు పార్టీ కేడర్ కేశినేని తీరుపై మింగుడు పడడంలేదు. కేశినేని బ్రదర్స్ మధ్య తలెత్తిన విబేధాలు పార్టీకి తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయంటున్నారు కొందరు నేతలు. తాజాగా ఎంపీ కేశినేని నాని చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం రేపుతున్నాయి. వైసీపీ ప్రజాప్రతినిధులు బాగా పనిచేస్తారని, సమస్యలు ఏవైనా వెంటనే పరిష్కారం చూపుతారంటూ ఎంపీ కేశినేని నాని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అవసరమైతే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని సంకేతాలు ఇస్తున్నారు. రేపు ఏ పిట్టల దొరకు టికెట్ వచ్చినా నాకు ఇబ్బంది లేదన్నారు. ప్రజలు కోరుకుంటే ఇండిపెండెంట్ గా గెలుస్తానేమో? అన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని ఎంపీ కేశినేని నాని అన్నారు. ప్రజల కోసం ఒక పార్టీ ఎంపీ, మరో పార్టీ ఎమ్మెల్యే కలిసి పనిచేస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇది తన అభిప్రాయం అన్నారు. దీనిని ఇతర రాజకీయ పార్టీలు, వ్యక్తులు ఎలా తీసుకున్నా తనకేం భయంలేదన్నారు. ఈ పార్టీ టికెట్ ఇస్తుందా? మళ్లీ ఎంపీ అవుతానా? అనే భయం తనకు లేదన్నారు. పదేళ్లలో తాను చేసిన అభివృద్ధి పనులు దేశంలో ఇంకెవరైనా చేశారో చూపండన్నారు. విజయవాడ అభివృద్ధికి ఢిల్లీ స్థాయిలో ఏదైనా చేయించగలన్నారు. పార్టీ ఐడియాలజీ కోసం పోరాడాలి కానీ, పిచ్చి గోల ఏంటని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు కాదు వేదికలు మాత్రమేన్న కేశినేని నాని, మాకు చంద్రబాబు నాయకుడు, వాళ్లకు జగన్ నాయకుడు అని స్పష్టం చేశారు. జగన్, చంద్రబాబు విరోధంగా ఉన్నారు తప్ప మిగతా వాళ్లెవరూ విరోధులు కాదన్నారు. తాను ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని చెప్పారు.మరోవైపు కేశినేని నానిపై వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రశంసలు కురిపించారు. ఎంపీ కేశినేని నానితో కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తర్వాత కేవలం అభివృద్ధి మాత్రమే నాని నినాదం అన్నారు. తనది అదే అభిప్రాయమన్నారు. పార్టీలు వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎంపీ కేశినేని నాని మైలవరం కోసం రూ.3 కోట్ల నిధులు ఇచ్చారని వసంత కృష్ణ ప్రసాద్ గుర్తుచేశారు. కేశినేని తాత, మా నాన్న పార్టీలు వేరైనా అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. పార్టీల గురించి వ్యక్తిగత విభేదాలు పెట్టుకోకూడదన్నారు. ఇటీవల సుజనా చౌదరిని కూడా నిధులు అడిగానన్నారు. కొండపల్లి ఎన్నికల్లో ఇరువురం మా పార్టీల కోసం గట్టిగా పనిచేశామన్నారు వసంత కృష్ణ ప్రసాద్.విజయవాడ ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యలు ఇటీవల టీడీపీలో కలకలం రేపాయి. ఇన్నాళ్లు అసంతృప్తితో ఉన్నా ఎప్పుడూ పార్టీపై కామెంట్స్ చేయని ఆయన.. ఏకంగా వైసీపీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. అభివృద్ధి కోసం వైసీపీతో కలిసి పనిచేస్తానని అనడంతో టీడీపీ నేతలు ఇరుకున పడ్డారు. నందిగామలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని నాని, స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ బాగా పనిచేస్తున్నారని ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ప్రశంసలు కురిపించారు. ఎమ్మెల్యే జగన్మోహన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేస్తు?న్నారన్నారు. టీడీపీ, వైసీపీ సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని చెప్పుకొచ్చారు.

# కవ్వింపులతో పార్టీలు

**గుంటూరు :**

ఎన్నికలు ఏవైనా పార్టీలకు కీలకమే. నెగ్గడానికి అనేక ఎత్తుగడలు వేస్తాయి. కానీ.. ఇటీవల కాలంలో ఎలక్షన్స్ అంటే అర్థమే మారిపోయింది. గతానికి ఇప్పటికి పోలికే లేదు. గత నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనం. ఇక పార్టీల మధ్య అసలు సిసలు పోరంటే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలే. ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. వాటికి ఇంకా సమయం ఉన్నప్పటికీ.. అధికారంలో ఉన్న వైసీపీ.. విపక్ష టీడీపీ తమ అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నాయి.అసెంబ్లీ ఎన్నికలు ఏపీలో కొత్త చరిత్ర సృష్టించాయి. అప్పటి వరకు అధికారంలో ఉన్న టీడీపీ కేవలం 23 స్థానాల్లో నెగ్గి ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంటే.. వైసీపీ అంచనాలను మించి 151 సీట్లలో నెగ్గి రికార్డు నెలకొల్పింది. వార్ వన్‌సైడ్ అన్నట్టుగా ఫలితాలు వచ్చాయి. చూస్తుండగానే నాలుగేళ్లు గడిచిపోయింది. కళ్ల ముందు మళ్లీ ఎన్నికల చిత్రం కనిపిస్తోంది. సమయం లేదు మిత్రమా అన్నట్టు దూకుడు ప్రదర్శిస్తున్నాయి వైసీపీ, టీడీపీ.ఇటీవల కాలంలో వివిధ సభల్లో పాల్గొంటున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. విపక్షాలపై తీవ్రస్థాయిలో దాడి చేస్తున్నారు. చంద్రబాబు అండ్ కో అంటూ కన్నెర్ర చేస్తున్నారు కూడా. రాష్ట్రంలో పేదలకు, పెత్తందార్లకు మధ్య వార్ జరుగుతోందని చెబుతూనే.. రాబోయే కురుక్షేత్ర యుద్ధంలో దేవుడితోపాటు జనమే తనకు అండగా ఉంటారని గట్టి ధీమాతో ప్రకటనలు చేస్తున్నారు.ఇక మహానాడు వేదికగా రెండురోజుల పాటు ప్రసంగించిన టీడీపీ అధినేత చంద్రబాబు సైతం వచ్చే ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంగా అభివర్ణించారు. ఏకంగా సమరశంఖమే పూరించారు. కౌరవ సభను గౌరవ సభగా మారుస్తానని కామెంట్ చేశారు బాబు.వైసీపీ, టీడీపీలు వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి అని చెప్పడానికి వాళ్ల కామెంట్సే అద్దం పడుతున్నాయి. తగ్గేదే లేదన్నట్టుగా మాటలతో కవ్వింపులకు దిగుతున్నారు. ఏకంగా ఎన్నికలను యుద్ధంగా పరిగణిస్తూ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. పొత్తులు.. ఎత్తులు.. జిత్తులు.. కుయుక్తులు రాజకీయ వాతావరణాన్ని ఎలాంటి మలుపు తిప్పుతాయో కానీ.. ఎన్నికలు సమీపించే కొద్దీ ఈ మాటలు కోటలు దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కోడలు చేతిలో అత్త దారుణ హత్య

**తిరుపతి :**

అత్తా కోడళ్ల మధ్య చిన్న చిన్న గొడవలు రావడం చూస్తుంటాం. కానీ ఆ గొడవలు కొందరివి రోజుల్లోనే పరిష్కారం అయితే, మరికొందరి సమస్య ఏళ్ల తరబడి కొనసాగుతోంది. కానీ తమిళనాడులో ఓ అత్తా కోడళ్ల మధ్య జరిగిన గొడవ చివరికి ప్రాణం తీసేంత వరకూ దారి తీసింది. అత్తను ప్లాన్ ప్రకారం ఎవరూ లేని సమయం చూసి మరి అత్త ఇంట్లో ప్రవేశించిన కోడలు విచక్షణారహితంగా దాడి చేసింది, తీవ్ర గాయాలపాలైన అత్త చికిత్స పొందుతూ ఆసుపత్రిలో చనిపోయింది. అసలు ఏం జరిగిందో తెలుసుకున్న పోలీసులు మాత్రమే కాదు, స్థానికులు సైతం షాకయ్యారు. కోడలు అలా ప్లాన్ చేసింది మరి.తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్వేలి జిల్లా, సీతాపల్పనల్లూరు సమీపంలోని తులుకార్కులం పంచాయతీ పరిధిలోని వడుకనపట్టి గ్రామానికి చెందిన షణ్ముగవేల్ (63), సీతారామ లక్ష్మి(58) దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇటీవల సుద్దమల్లి సమీపంలోని కొండానగర్‌లో కుమార్తెకు ఘనంగా వివాహం జరిపించారు షణ్ముగవేల్, సీతారామలక్ష్మి దంపతులు. వీరి కుమారుడు రామస్వామికి ఐదేళ్ళ కిందటే వివాహం చేశారు. రామస్వామి భార్య మహాలక్ష్మికి అత్త సీతారామలక్ష్మికి మొదటి నుండి సఖ్యత ఉండేది కాదు. తరచూ వీరి మధ్య ఏదో విషయంలో గొడవ జరుగుతూ ఉండేది. ఇరుగుపొరుగు వారు ఇద్దరికి నచ్చచెప్పేవారు. ఇలా తరచూ చిన్న చిన్న కారణాలతో గొడవ పడుతూ ఇరుగుపొరుగు వారికే తలనొప్పిగా మారారు.ఈ క్రమంలో అత్తగారింట్లో ఉండేందుకు ఇష్టపడని మహాలక్ష్మి దంపతులకి రామస్వామి తల్లిదండ్రులు నివాసం ఉంటున్న వెనుక వైపే ఇళ్ళు కట్టించి ఇచ్చారు. కానీ మహాలక్ష్మి ఏదోక కారణంతో తరచూ అత్త సీతారామలక్ష్మితో గొడవ పడేది. ఈ క్రమంలో ఎలాగైనా అత్త సీతారామలక్ష్మిని హత్య చేయాలని ప్లాన్ చేసింది. తన ప్లాన్ ప్రకారం హెల్మెట్ ధరించిన మహాలక్ష్మి మగవారి లాగా దుస్తులు ధరించి సోమవారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తున్న సీతారామలక్ష్మిపై కర్రతో విచక్షణారహితంగా దాడి చేసింది. ఆపై ఆమె మెడలోని ఐదు తులాల బంగారు గొలుసును దోచుకెళ్ళింది. ఇది దొంగల పనిగా చిత్రించేలా కోడలు మాస్టర్ ప్లాన్ వేసింది.కోడలు కర్రతో దాడి చేయడా సీతారామలక్ష్మి గట్టిగా కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు ఆమె ఇంటికి చేరుకునే లోపే కోడలు మహాలక్ష్మి అక్కడినుంచి పరార్ అయ్యింది. రక్తపు మడుగులో ఉన్న అత్తను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సీతాపల్ప నల్లూరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ (ఇన్‌చార్జి) రాధ హత్యాయత్నం కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి ఇంట్లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఈ ఘటనలో కోడలు మహాలక్ష్మి హస్తం ఉన్నట్లు గుర్తించి మహాలక్ష్మిని అదుపులోకి తీసుకుని విచారించగా, విషయం మొత్తం బట్టబయలు అయ్యింది. మహాలక్ష్మి చెప్పిన విషయాలకు పోలీసులే షాక్ అయ్యారు. దీంతో నిందుతురాలిని అరెస్టు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతా రామలక్ష్మి తెల్లవారుజామున మృతి చెందింది.రామస్వామికి పెళ్లయినప్పటి నుంచి అత్తగారు, కోడలు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇలా వారిద్దరి మధ్య ఏర్పడిన సమస్యను పరిష్కరించేందుకు షణ్ముగవేల్ నివాసం ఉంటున్న ఇంటి వెనుక భాగంలో రామస్వామి, మహాలక్ష్మి దంపతులకి కొత్త ఇల్లు కట్టించారు అత్తామామలు. అయితే మహాలక్ష్మి తన అత్తవారితో తరచూ గొడవలు పడుతుండేది. అప్పుడప్పుడు ఇరుగుపొరుగు వచ్చి సర్ది చెప్పేవారు. ఈ క్రమంలో 10 రోజుల క్రితం వీరి మధ్య మళ్లీ గొడవ జరగగా.. అత్తను హత్య చేయాలని, పైగా తనపై అనుమానం రాకుడదని మహాలక్ష్మి ప్లాన్ చేసింది. సోమవారం ఉదయం సీతారామలక్ష్మి ఇంట్లో నిద్రిస్తుండగా హెల్మెట్ ధరించి ఇంట్లోకి వెళ్లిన మహాలక్ష్మి అత్తగారిపై కర్రతో విచక్షణ రహితంగా దాడిచేసి గాయపరిచింది. అత్త కేకలు వేయడంతో అక్కడినుంచి పరారైంది కోడలు. ఇది దొంగల పనేనని నమ్మించేందుకు అత్త మెడలోని 5 తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లింది. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా.. దాడి చేసి చైన్ ఎత్తుకెళ్లింది మహాలక్ష్మి అని తేలింది. దొంగలు వృద్ధురాలిపై దాడి చేసినట్లు గ్రామస్థులు భావిస్తారని, తనపై అనుమానం రాదని మహాలక్ష్మి నాటకం ఆడినట్లు తేలింది. అనంతరం పోలీసులు ఆమెను కోర్టులో హాజరుపరిచి కొక్రాకుళం మహిళా జైలుకి తరలించారు.

# కోడెల ఫ్యామిలీకి చెక్

**గుంటూరు :**

ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ నియమితులయ్యారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి టీడీపీ ఇన్‌ఛార్జీగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గంపై అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతోంది. జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సొంత నియోజక వర్గం ఇది. 2019 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోడెల శివప్రసాద్ రావును 20 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. కోడెల కన్నుమూసిన తరువాత ఆయన కుమారుడు శివరాంకు టికెట్ లభిస్తుందనే అంచనాలు ఉన్నాయి. దీనికి భిన్నంగా సత్తెనపల్లి నియోజకవర్గం బాధ్యతలను మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు అప్పగించింది తెలుగుదేశం పార్టీ. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థిగా కన్నా పోటీ చేయడం దాదాపుగా ఖాయమైనట్టే. కోడెల శివరాం లేదా ఆయన కుటుంబానికి టికెట్ కేటాయించట్లేదనే విషయాన్ని టీడీపీ చెప్పకనే చెప్పినట్టయింది. అంబటి రాంబాబు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. అదే సామాజిక వర్గానికి చెందిన కన్నా లక్ష్మీనారాయణను బరిలోకి దింపింది టీడీపీ. నిజానికి కన్నా లక్ష్మీనారాయణ సొంత నియోజకవర్గం పెదకూరపాడు. వరుసగా అయిదుసార్లు ఆయన ఇక్కడి నుంచి గెలుపొందారు. 2009లో గుంటూరు వెస్ట్‌కు మారిపోయారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా నరసరావుపేట నుంచి లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. కాపు, రెడ్డి సామాజిక వర్గం ఓటుబ్యాంక్ పెద్ద సంఖ్యలో ఉండే నియోజకవర్గం సత్తెనపల్లి నుంచి కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడం దాదాపు ఖరారైన నేపథ్యంలో– వైఎస్ఆర్సీపీ ఎలాంటి ప్రతివ్యూహాన్ని రూపొందిస్తుందనేది ఆసక్తిగా మారింది. సత్తెనపల్లికే చెందిన మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి ఇటీవలే వైఎస్ఆర్సీపీలో చేరిన నేపథ్యంలో ఆయనకు లేదా ఆయన కుమారుడు నితిన్ రెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశాలు లేకపోలేదు.

# పేర్లు మార్చి.. ఏ మార్చి... ముంచేశాడు

**హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో ఆరేళ్ల క్రితం నిషేధించిన మల్టీ లెవల్ మార్కెటింగ్ పథకానికి పేరు మార్చి కొత్త పేరుతో జనాలను ఏమార్చి కోట్ల రుపాయలు కొల్లగొట్టినట్టు పోలీసులు గుర్తించారు.కొన్నేళ్ల క్రితం పోలీస్ కేసులతో మూతబడిన క్యూ నెట్ సంస్థ వి ఎంపైర్‌గా మార్చి లావాదేవీలు నిర్వహించి జనాల్ని ముంచింది. హైదరాబాద్‌లో కొన్నేళ్ల క్రితం పోలీసులు నిషేధించిన క్యూనెట్ సంస్థ వి–ఎంపైర్‌గా పేరు మార్చుకొని అమాయకులు, నిరుద్యోగులను మోసగిస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించారు.సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో నలుగురు యువతులు, ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తుండగా క్యూనెట్ వ్యవహారం వెలుగుచూసింది. ఈ కేసులో 12 మందిని అరెస్టుచేశారు. అనంతరం కేసు దర్యాప్తును సీసీఎస్‌కు బదిలీచేశారు.డీసీపీ శబరీష్ ఆధ్వర్యంలో 3 నెలలుగా గాలించి ప్రధాన సూత్రధారి బెంగళూరుకు చెందిన జి.రాజేష్ అలియాస్ రాజేష్‌ఖన్నాతో పాటు నగరానికి చెందిన మనీష్ కత్తి, సయ్యద్ అజ్మత్ మెహ్ది సజ్జద్‌లను అరెస్టుచేశారు. నగరంలో బోనస్‌లు, బహుమతుల పేరిట ఎరవేస్తూ మోసాలకు పాల్పడుతున్న రెండు మల్టీమార్కెటింగ్ సంస్థలపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌తో పాటు డీసీపీలతో కలిసి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన గుమ్మడిల్లి రాజేష్ అలియాస్ రాజేష్‌ఖన్నా క్యూనెట్ సంస్థను నిర్వహిస్తున్నాడు. ఎంబీఏ పూర్తిచేసిన రాజేష్ హాంకాంగ్ కేంద్రంగా ప్రారంభించిన క్యూనెట్‌లో పనిచేశాడు. 2017లో భారత్‌లో క్యూనెట్ కార్యకలాపాలను నిషేధించాక వి–ఎంపైర్ పేరుతో దక్షిణ భారత దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. రాజేష్ అనుచరులు స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో కార్యాలయం ప్రారంభించి మోసాలకు తెరలేపారు. విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేటు లిమిటెడ్‌లో పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చంటూ ప్రచారంచేశారు.రాజేష్ ఆధ్వర్యంలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారు. నెలకు రూ.20,000 పెట్టుబడితో రూ.60వేల ఆదాయం, రూ.50వేల పెట్టుబడితో రూ.లక్షన్నర సంపాదన వస్తుందంటూ మభ్యపెట్టారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల యువతీ, యువకులు అప్పులు తెచ్చి మరీ ఇతడికి చెల్లించారు.ఈ క్రమంలో దాదాపు 150 మంది బాధితుల నుంచి రూ.3 కోట్లు వసూలుచేశారు. కొంతకాలం పెట్టుబడికి ఆదాయం ఇస్తూ వచ్చినా తరువాత ముఖం చాటేసేవారు. చెల్లించిన సొమ్ము వెనక్కి తీసుకోవాలంటే ఒక్కొక్కరు మరో ఇద్దరిని సభ్యులుగా చేర్పించాలంటూ షరతు విధించేవారు. దీంతో తమ సొమ్ము తిరిగి రాబట్టుకోడానికి బాధితులు నిర్వాహకులు చెప్పినట్టు చేసేవారు.స్వప్నలోక్ అగ్నిప్రమాదంతో వీరి మోసాలు వెలుగుచూడడంతో విహాన్ సంస్థకు చెందిన 35 బ్యాంకు ఖాతాల్లో రూ.54 కోట్లు సీజ్ చేసినట్లు సీపీ చెప్పారు. ఈ కేసులో నగదు చెల్లించిన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కేసులో ప్రధాన నిందితుడైన రాజేష్‌ఖన్నా కోసం రెండు నెలలు గాలించి అరెస్టు చేశామని సీసీఎస్ డీసీపీ శబరీష్ వివరించారు.రూ.2వేలు ఖరీదుచేసే చేతి వాచీని మల్టీ లెవల్ మార్కెటింగ్ సంస్థలో సభ్యత్వం కోసం రూ.59,020కి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పిరమిడ్ తరహాలో రాయితీలు, బోనస్‌లు, బహుమతుల ఎరవేస్తూ నగరంలో మల్టీమార్కెటింగ్ మాయాజాలంతో పలు సంస్థలు మోసాలకు పాల్పడుతున్నాయని వెల్లడించారు.ఇ–స్టోర్ ఇండియా– యాక్సిస్ ఇ క్రాప్ ప్రైవేటు లిమిటెడ్, ఆయుర్వేదిక్ హెల్త్ ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో మనీష్, సయ్యద్ అజ్మల్ మార్కెటింగ్ ఇన్‌ఛార్జులుగా సూపర్ మార్కెట్ స్కీమ్ ప్రారంభించారు. స్కీంలో చేరిన సభ్యులు ప్రతి నెలా రూ.9000 ఉత్పత్తులు కొనుగోలు చేస్తే లాభాలు, రాబడి అందిస్తామంటూ ఆశ చూపించారు.నగరాలు, పట్టణాల్లో ఇ–స్టోర్ ప్రారంభించేందుకు రూ.25 లక్షలు పెట్టుబడి పెడితే ప్రతి నెలా రూ.లక్ష లాభం వస్తుందంటూ నమ్మించడంతో తెలుగు రాష్ట్రాల్లో 300 మంది రూ.కోట్లు ముట్టజెప్పారు. ఇలా దేశవ్యాప్తంగా రూ.1000 కోట్లు వసూలుచేశారు. కొన్నినెలలు ఠంచనుగా అందజేసినా, తరువాత చేతులెత్తేశారు. ఈ సంస్థల బాధితులు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉన్నారని సీపీ తెలిపారు.ప్రస్తుతం ఇద్దరు నిందితులను అరెస్టుచేసి వారి బ్యాంకు ఖాతాల్లోని రూ.6.50 కోట్లు సీజ్‌చేశామని పేర్కొన్నారు. వీరి సంస్థల్లో చేరి ఎవరైనా మోసపోతే వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.

# పత్తి సాగులో ఆధునిక పద్ధతులు

**గుంటూరు :**

వ్యవసాయంలో ప్రయివేటు సంస్థల భాగస్వామ్యం పెరుగుతోంది. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో పత్తి సాగులో ఆధునిక పద్ధతుల పేరుతో మోడల్ ప్లాంట్లను ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలతో కలిపి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు మన రాష్ట్రాన్నీ ఎంపిక చేసింది. ఈ ప్రాజెక్టుకు విత్తన కంపెనీల అసోసియేషన్ భాగస్వామ్యం ఎక్కువగా కల్పించింది. 2023–24 వ్యవసాయ సంవత్సరంలో రాష్ట్రంలోని ఆరు జిల్లాల పరిధిలో 17 క్లస్టర్లను ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శికి కేంద్ర వ్యవసాయ శాఖ ఇటీవల లేఖ రాసింది. అనంతపురం జిల్లా గుత్తి, పెద్దఒడుగూర్, గుంటూరు జిల్లా యడ్లపాడు, పత్తిపాడు, వట్టి చెరకూరు, కృష్ణా జిల్లా ఎ.కొండూరు, మైలవరం, కర్నూలు జిల్లా ఆదోని, నంద్యాల జిల్లా నంద్యాల, పల్నాడు జిల్లా దాచేపల్లి, గురజాల, కారంపూడి, మాచవరం, మాచర్ల, పిడుగురాళ్ల, అచ్చంపేట తదితర ప్రాంతాలను ఈ క్లస్టర్లకు ఎంపిక చేశారు. మొత్తం 861 మంది రైతుల పొలాల్లో పత్తి సాగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్క క్లస్టర్‌లో ప్లాంట్‌ను 3,650 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం) ఆధ్వర్యంలో రూ.41.86 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ విభాగం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన లేఖలో తెలిపింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడం, నాణ్యమైన ఉత్పత్తులను సాధించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టును ఎంపిక చేసినట్టు పేర్కొంది. నాగపూర్‌లోని భారత పత్తి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ పర్యవేక్షణలో ఈ ప్లాంట్లను ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎస్ఐఐ), నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించేలా భాగస్వామ్యం కల్పించారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం పంపిన రైతుల జాబితాలను నాగపూర్‌లోని భారత పత్తి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ పరిశీలించి ఈ ప్రాజెక్టుకు రైతులను ఎంపిక చేయనుంది. ఇందుకయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. నూజివీడులోని జాతీయ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఎఐ) రైతులకు ఇన్‌పుట్స్‌ను సరఫరా చేస్తుంది. నాగపూర్‌లోని భారత పత్తి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ పర్యవేక్షణలో ఈ ప్లాంట్లను ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎస్ఐఐ) రైతులకు సాంకేతిక శిక్షణ అందిస్తాయి. దేశంలో పత్తి విస్తీర్ణం పెంచాలని, ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న ఆర్గానిక్ కాటన్ డిమాండ్‌కు అనుగుణంగా ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. నేషనల్ సీడ్ అసోసియేషన్ రైతులకు ఏ విధంగా సహాయం చేస్తుంది? ఏ శాఖ అధికారులు ఎంతవరకు భాగస్వామ్యం అవుతారు? రైతులకు జరిగే ఉపయోగాలపై ఇంకా నిర్దిష్టంగా ఆదేశాలు విడుదల కాలేదు.

## రామాపురంలో ఉద్రిక్తత..పోలీసు పికెట్ ఏర్పాటు

**బాపట్ల**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురంలో ఉద్రికత్త నెలకొంది. .ఇటీవల రామాపురం.. కటారివారి పాలెం గ్రామల మధ్య ఘర్షణ వాతావారం నెలకొనడంతో ఏటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు. రామాపురంలో క్షుద్రపూజలు చేస్తున్నాడని ఓ వ్యక్తిని గ్రామస్తులు నిలదీశారు. దింతో ఆ వర్గానికి చెందిన 85 కుటుంబాలు కటారివారిపాలెం తీరప్రాంతానికి వలస వేళ్ళాయి. వలస వేళ్ళిన కుటుంబాలతో రామాపురం గ్రామస్దులతో మత్స్యకార పెద్దలు ఆధికారులు చర్చలు జరిపి ఇరువర్గాల మధ్య సంధి కుదిర్చారు. అయితే ఏమి జరిగిందో ఏమో కాని బుధవారం మళ్లి రామాపురంలోని ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘర్షణను నిలవరింవేందుకు వేళ్ళిన పోలీసుల పై రాళ్ళదాడి చేశారు. ఈ దాడిలో పలువురు పోలీసులకు తలలు పగిలి తీవ్రరక్తగాయాలు అయ్యాయి. గత కొంత కొలంగా మత్స్యకార గ్రామల మధ్య ఘర్షణ వాతావారణం నెలకొనడంతో పోలీసులు పికెటింగ్ ను నిర్వహిస్తున్నారు.

## ఉపాధీ కూలీల నిరసన

**ఏలూరు**



పెదవేగి మండలం కొప్పాక గ్రామం లో 6వారాలుగా కరువు పనులు చేస్తున్నా కూలి డబ్బులు ఇవ్వడం లేదని మేము ఏమిటిని బ్రతకాలని సుమారు 200 మంది కరువు పనులు కూలీలు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఇంతవరకు కొత్త పనులకు ప్రతిపాదనలు లేవని చేసే పనులకు వేసే మాస్టర్ లకు పొంతన లేదని ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బంది పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో బాధ్యత లేని ఉపాధి హామీ పనుల అధికారులు పనిచేయడం మా ఖర్మ అని కొప్పాక సర్పంచ్ భాస్కర్ దీక్షిత్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా గ్రామం లో కరువు పనుల కూలీలు ఎదుర్కొంటున్న దుస్థితి పై మండల .జిల్లా స్థాయి అధికారులకు మొఱ్ఱ పెట్టుకున్నా వారిముందు శంఖం ఊదినట్టుగా అధికారులేవరూ పట్టించు కున్న వారే లేరని అన్నారు.గ్రామ పంచాయతీ లో కరువు పనులు జరుగుతున్న తీరు దిక్కూ దివానం లేని విధం గా ఉందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటె కేవలం లక్ష రూపాయల బిల్లు చేయాలన్నా 5 నుండి 10 వేలు మామూళ్లు తీసుకుని చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయని సమాచారం.మరి ఎక్కువ మొత్తాల బిల్లాలకు పర్సెంటేజ్ ఇంకెంత వసూలు చేస్తున్నారో నని అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అంటున్నాయి

## రోడ్డు ప్రమాదం లో ముగ్గురు దుర్మరణం


**తిరుపతి**



ఆర్టీసి బస్సు ను కారు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందగా మరో ఇరువురి పరిస్థితి విషమంగా వుంది. తిరుపతి -శ్రీకాళహస్తి ప్రధాన రహదారిలో ఏర్పేడు మండలం మేర్లపాక చెరువు వద్ద ఘటన జరిగింది. మృతుల్లో భార్యాభర్తతో పాటు చిన్నారి పాప వున్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా దంతాల పల్లె కు చెందిన కుటుంబం గా గుర్తించారు. క్షతగాత్రులను తిరుపతి రుయా ఆసుపత్రి కి తరలించారు. సంఘటన స్థలానికి ఏర్పేడు సిఐ శ్రీహరి సిబ్బందితో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## బ్రిడ్జ్ పై కారు బోల్తా వ్యక్తి మృతి

**ఏలూరు**



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లో తల్లాడ - దేవరపల్లి జాతీయ రహదారిపై బైనేరు బ్రిడ్జి పై నుంచి కారు బోల్తా పడింది. జాతీయ రహదారి నుంచి వాగు సమీపంలో కారు మూడు పల్టీలు కొట్టింది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. బ్రిడ్జి సమీపం లో నూతన వంతెన నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి. హెచ్చరిక సంకేతాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏరియా ఆస్పత్రి లో అగ్ని ప్రమాదం

**కామారెడ్డి**



బాన్సువాడ ఏరియా ఆస్పత్రి లో అగ్ని ప్రమాదం జరిగింది. అపరేషన్ థియేటర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చేలరేగాయి. సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలర్పివేసారు. అగ్ని ప్రమాదం నేపధ్యంలో రోగులను పై అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్ లోకి తరలించారు.

# పోకిరీల ఆట కట్టిస్తున్న దిశ యాప్

**రాజమండ్రి :**

రైలు ప్రయాణంలో ఉన్న యువతిని ఓ పోకిరి వేధించాడు, మరో ఘటనలో లోన్ యాప్‌లో అప్పు తీసుకోకపోయినా డబ్బు కట్టాలని వేధింపులు మొదలయ్యాయి. రెండు ఘటనల్లో బాధిత మహిళలు దిశ యాప్‌ను ఆశ్రయించడంతో పోలీసులు వారి ఆట కట్టించారు.అత్యవసర పరిస్థితుల్లో లోన్ యాప్ ద్వారా నగదు తీసుకోవాలని భావించిన ఓ మహిళకు చేదు అనుభవం ఎదురైంది. ఆన్‌లైన్‌లో కనిపించిన రూపీ పే యాప్ ను డౌన్లోడ్ చేసింది. నిర్వాహకుల నుంచి ఒక్క రుపాయి అప్పు తీసుకోకపోయినా వారు ఆ మహిళకు నరకం చూపించడం మొదలుపెట్టారు.లో డబ్బులు వేయకుండానే డబ్బు కట్టాలని మహిళను వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది.బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే కనకదుర్గ అనే మహిళ నగదు అవసరమై రూపీ పే యాప్ ను డౌన్లోడ్ చేసింది. ఆన్ లైన్ లోన్ యాప్ లో తన ఆధార్ కార్డ్, పాన్ కార్డు లను అప్లోడ్ చేసింది. రూపీ పే యాప్ నుండి నగదు వస్తుందనుకంటే వేధింపులు మొదలయ్యాయి.లోన్ యాప్ నుండి తనకు ఎలాంటి డబ్బులు రాలేదని కనకదుర్గ చెప్పినా నిర్వాహకులు పట్టించుకోలేదు. నెలాఖరుకు డబ్బులు కట్టకపోతే పరువు తీస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు దిశ కు కాల్ చేసి సమాచారం ఇచ్చింది.రూపీ పే యాప్ లో ఎలాంటి రుణం తీసుకోపోయినా తనను వేధింపులకు గురిచేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు కనకదుర్గ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన వివరాల మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. లోన్ యాప్ మోసాల పట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని దిశ పోలీసులు సూచించారు.రైల్లో ప్రయాణిస్తున్న యువతితో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిని అనంతపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి మైసూరు వెళుతున్న యువతిని అదే కోచ్‌లో ప్రయాణించిన యువకుడు అసభ్యంగా ప్రవర్తించడం మొదలు పెట్టాడు. అతని చేష్టలతో విసిగిపోయిన యువతి దిశ కు కాల్ చేసి సహాయం కోరింది. బెంగుళూరుకు చెందిన యువతి ఫిర్యాదుతో అనంతపురం పోలీసులు అలెర్ట్ అయ్యారు.కాచిగూడ నుండి మైసూర్ వెళ్తున్న ట్రైన్ ధర్మవరం చేరుకునే సరికి బాధితురాలిని గుర్తించారు. అపరిచిత వ్యక్తి తనను ఇబ్బంది పెడుతున్నాడని చెప్పడంతో తమిళనాడు కు చెందిన రామరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు క్షేమంగా మైసూర్ వెళ్లేంత వరకు దిశ టీం పర్యవేక్షించింది. దిశ రూూ కు కాల్ చేసిన వెంటనే స్పందించిన పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు చెప్పింది.

# విజయవాడకు మెట్రో భాగ్యం లేదా

**విజయవాడ :**

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ముందుకు కదలడం లేదు. తాజాగా ఏపీ ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి విజయవాడ గ్రామీణ మండలంలోని ఎనికేపాడు గ్రామం పరిధిలో 3 వేల 272.55 చదరపు గజాల భూసేకరణ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. దీనికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏపీ ప్రభుత్వ చర్యలు చూస్తూ ఉంటే విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్టు ముందుకు కదలడం కష్టమేనని అంటున్నారు. గత ప్రభుత్వం 2017లో మెట్రో రైల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. దానిలో భాగంగా ఎనికేపాడు పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలోని 3 వేల 272.55 చదరపు గజాల్ని తీసుకోవాలని నిర్ణయించింది. వాటిలో కొంత గ్రామకంఠం భూమితో పాటు, వివిధ వ్యక్తులకు చెందిన ఇళ్ల స్థలాలున్నాయి. ఆ భూ సేకరణ ప్రతిపాదన రద్దు చేస్తూ కలెక్టర్ ఇప్పుడు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జారీ చేసిన భూసేకరణ ముసాయిదా నోటిఫికేషన్ గడువు 2019లోనే ముగిసిందని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం మెట్రోరైల్ ప్రాజెక్టుపై ముందుకు వెళ్లాలని నిర్ణయిస్తే అప్పుడు మళ్లీ కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విజయవాడ మెట్రో రైల్ మార్గం కోసం గత ప్రభుత్వం భూసేకరణకు ప్రతిపాదించింది. ఆ భూమిని భూసేకరణ నుంచి తప్పిస్తే వాటి యజమానులు అక్కడ భవనాలు నిర్మించుకోవచ్చు. విజయవాడలో అభివృద్ధికి వైసీపీ కట్టుబడి ఉంటుందని గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని.. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక మెట్రోను పట్టించుకోకపోవడంతో విమర్శలు కూడా వస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రతి పక్షాలు కూడా ఎదురుదాడి చేయడానికి ఉపయోగించుకోవచ్చు. ఇంత వరకు మెట్రో రైళ్ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తో పాటు ఈశాన్య రాష్ట్రాలు, జార్ఖండ్, ఒడిశా వంటి కొన్ని రాష్ట్రాలే ఉన్నాయని అంటున్నారు.

# సస్పెండ్ చేసినా పార్టీలో ఉన్నట్టేనా

**రాజమండ్రి :**

చాలా రోజుల తర్వాత ఎమ్మెల్సీ అనంత బాబు వైసీపీలోకి రీ ఎంట్రీ ఇచ్చారు. పార్టీ కేడర్ కూడా ఆయన్ని ఘనంగానే స్వాగతించింది. అయితే.. ఇక్కడే ఒక ప్రాధమికమైన అనుమానం వస్తోందట. అధికార పార్టీ ఆయన మీద సస్పెన్షన్‌ని ఎత్తేసిందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.తన కారు డ్రైవర్ హత్య, అరెస్ట్ తర్వాత అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది వైసీపీ నాయకత్వం. ఈ కేసులో ఆయన 210 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండి.. గత డిసెంబర్ 15వ తేదీన బెయిల్ పై విడుదలయ్యారు. అప్పటి నుంచి ఇంటికే పరిమితం అయినా?రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టు నిలుపుకోవడానికి రంపచోడవరంలో తాజాగా పొలిటికల్ రీ ఎంట్రీ ఇచ్చారు. ఇది చూసి ఆయన అనుచరులు సంబరాలు చేసుకుంటున్నారు. కానీ? వాస్తవానికి ఎమ్మెల్సీ మీద సస్పెన్షన్‌ని ఇంకా ఎత్తేయలేదు అధికార పార్టీ. అలాంటప్పుడు పార్టీ పరమైన కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారన్న ప్రశ్నకు నాయకులు ఎవరి దగ్గరా సమాధానం లేదు. పైకి సస్పెండ్ అంటున్నా? వాస్తవానికి ఆయన పార్టీ తరపున తిరగాలనే నాయకత్వం కోరుకుంటోందని, అందుకే .. సస్పెండైన వ్యక్తి పార్టీ నాయకుడిలా హడావిడి చేస్తున్నా.. చూసీ చూడనట్టుగా ఉంటోందని చెప్పుకుంటున్నారు. అనంతబాబుకు రంపచోడవరం ఏరియా గిరిజనుల్లో గట్టి పట్టుంది. ఎమ్మెల్యే ధనలక్ష్మికి మరోసారి టిక్కెట్ ఇవ్వాలని డిసైడైన వైసీపీ అధినాయకత్వం ఆమె మళ్ళీ గెలవాలంటే అనంతబాబు బయట తిరగాల్సిందేనని గట్టిగా నమ్ముతోందట. అందుకే కేసు పేరు చెప్పి పైకి సస్పెండ్ చేసినా? పరోక్షంగా పని చేసుకొమ్మని సంకేతాలు పంపినట్టు స్థానికంగా చెప్పుకుంటున్నారు. రీ ఎంట్రీపై నాయకత్వపు మౌనానికి అదే కారణం అని అంటున్నారు.రంపచోడవరం కేంద్రంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్యక్షతన ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభ నిర్వహించారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,నియోజకవర్గ పరిశీలకుడు పరీక్షిత్ రాజ్, నియోజక వర్గానికి చెందిన జడ్పీటిసిలు,ఎంపీటీసీలు సభకు రావడంతో.. అనంతబాబుపై సస్పెన్షన్‌ని ఎత్తేశారనే సంకేతాలు వెళ్ళాయట. హత్యారోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. ఆయన్ని అసలు రాజ్యాంగ పదవి నుంచి కూడా తప్పించాలని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ అధిష్టానం ఆయన మీదున్న పార్టీ పరమైన సస్పెన్షన్‌ని ఎత్తేస్తుందా? లేక సస్పెన్షన్ సస్పెన్షనే? నీ పని నీదేనని ఆయనకు ఆయనకు భరోసా ఇస్తుందా అన్నది చూడాలి.

# పంచదార, గోధుమపిండి రూ.200

**ముంబై :**

మన పొరుగు దేశం పాకిస్థాన్‌లో దరిద్రం తాండవిస్తోంది. ఆ దేశంలో ద్రవ్యోల్బణం ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగి, సామాన్య జనం ఆకలితో అల్లాడుతున్నారు. పాక్‌లో చక్కెర రేటు కూడా ఏ నెలకానెల కొత్త ఎత్తులకు చేరుతోంది. పాకిస్థాన్ రూపాయి ప్రకారం, కిలో పంచదార ధర రూ. 130 నుంచి ఏకంగా రూ. 200కి పెరిగింది. కొన్నాళ్ల క్రితం రూ. 800 పలికిన 20 కిలోల గోధుమ పిండి ప్యాకెట్ ఇప్పుడు రూ. 4000కి చేరింది. అంటే, కిలో గోధుమ పిండి కూడా రూ. 200కు చేరింది. పాకిస్థాన్ ధనికులు కూడా ఈ రేట్లను చూసి కళ్లు తేలేస్తున్నారు.రంజాన్ సమయం ముందు నుంచే పాకిస్థాన్ గోధుమ పిండి కొరతను ఎదుర్కొంటోంది. ఇప్పటికీ ఆ సమస్య కొనసాగుతోంది. ఠఖీజ న్యూస్ రిపోర్ట్ ప్రకారం, అన్ని మిల్లులను మూసివేస్తున్నట్లు అక్కడి మిల్స్ అసోసియేషన్ ప్రకటించింది. పిండి మిల్లులపై పాక్ ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో, మిల్స్ అసోసియేషన్ సమ్మెకు దిగింది. దీంతో పిండి కొరత పెరిగి, ధరలు కూడా పెరిగాయి. ఐదు లక్షల బస్తాల గోధుమలను మిల్లులకు పంపుతామని ఆ దేశ ఆహార మంత్రి వాగ్దానం చేయడంతో, మిల్లు యాజమాన్యాలు సమ్మె విరమించాయి. రోజ్‌నామా ఇంతేఖబ్ రిపోర్ట్ ప్రకారం, దాల్బాందిన్‌లో, కిలో చక్కెర ధర అత్యధికంగా కిలో రూ. 200 పలుకుతోంది. సహ్బత్‌పూర్‌లో 20 కిలోల పిండి ధర రూ. 4000కు చేరింది. ఇవే కాదు, సామాన్య జనానికి ప్రతిరోజూ అవసరమయ్యే చాలా ఆహార పదార్థాలు రేట్లు భారీగా పెరిగాయి.పాకిస్థాన్ జీడీపీ లెక్కలు షాకింగ్‌గా ఉన్నాయని దునియా డైలీ పేర్కొంది. దేశ ఉఆఖ వృద్ధిని 5 శాతంగా అంచనా వేస్తే, వాస్తవంగా వచ్చిన వృద్ధి 0.29 శాతం. పారిశ్రామిక రంగం వృద్ధి లక్ష్యం 7.4 శాతం కాగా, వాస్తవ వృద్ధి 2.94 శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, ద్రవ్యోల్బణం రేటును 11.5 శాతానికి దించాలని పాకిస్థాన్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం అది 55 సంవత్సరాల గరిష్ట స్థాయికి 36.4 శాతం వద్ద ఉంది.

## ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం


**ఖమ్మం**



జిల్లాలోని కొణిజర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం కొణి జర్ల మండల కేంద్రం సమీపంలోని పెట్రోల్‌బంకు ఎదురుగా లారీ కారు పరస్పరం ఢీ కొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని తీవ్ర గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. మృతులు వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి రాజేష్, సుజాత దంపతులు, కుమారుడు అశ్విత్(13)గా గుర్తించారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఫార్మసీ కంపెనీలో రాజేష్ ఉద్యోగి. హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తుండగా ఈరోజు తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

## చిరుత సంచారంతో కలకలం

**రేణిగుంట**



రేణిగుంట మండలం కరకంబాడీ - అమరరాజా ఫ్యాక్టరీ గోడ సమీపంలో చిరుత సంచారం కలకలం రేపుతోంది. అటవీ ప్రాంతం నుంచి అమరరాజా ఫ్యాక్టరీ గోడ వరకు చిరుత రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అటవీ ప్రాంతం వైపు నుంచి ఇళ్లకు సమీపంలో పొదల్లో చిరుత దాగివుండడంతో ఏ క్షణంలోనైనా ఇళ్ల మీదకు వస్తుందనే ఆందోళనలో స్థానికులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కరకంబాడీ రోడ్ల చుట్టూ నాన్ వెజ్ వ్యర్థాలను కుప్పలు కుప్పలుగా వదలి వెళ్తుండడంతో అటవీప్రాంతంలో నుంచి జనసంచారంలోకి చిరుత వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందినా అటవీ అధికారులు స్పందించలేదని స్థానికులు మండిపడుతున్నారు.

## కౌన్సిలర్ దాడి..ఆసుపత్రిపాలయిన బాధితులు

**నరసాపురం**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం మంగలగుంటపాలెంలో తన పొలం లోకి వచ్చి వైసీపీ కౌన్సిలర్ దాడి చేశాడని బాధితులు ఆరోపించారు. నరసాపురం పట్టణ 26 వార్డు వైసీపీ కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్ తో పాటు అతనీ సోదరులు తనపై దాడి చేశారని బాధితులు నల్లి వెంకట రత్నం, (ఏసు) సూర్యతేజలు అంటున్నారు. వారు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాదితుల్లో ఒకరు గ్రామ వాలంటీర్ గా గుర్తించారు. వైసీపీ కౌన్సిలర్ దిలిప్ అతని సోదరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మహబూబాబాద్**



సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కేసముద్రం మండలం వెంక్యా తండాకు చెందిన బానోత్ అశోక్ (24). ప్రసవానికి పుట్టింటికి వెల్లిన తనబార్య తిరిగి కాపురానికి రావడంలేదని. కుమారుడిని కూడా చూపించడంలేదని బాధ పడ్డాడు. అత్తింటివారి వేధింపులు, హేళనలతో మనస్థాపం చెందానని ఆరోపిస్తూ సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల కిందట జరిగిన ఈ సంఘటన ఆసుపత్రిలో చికిత్స పొందుతు గురువారం మృతి చెందాడు. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ఖమ్మం**

ఖమ్మం జిల్లా కొనిజర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో కారును లారీ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరొకరికి పరిస్థితి విషమంగా వుంది. కారులో వెళుతున్నపారుపల్లి రాజేష్, పారుపల్లి సుజాత, పారుపల్లి ఆశిక్ సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. పెద్ద కుమారుడు పారుపల్లి దివిజిత్ పరిస్థితి విషమనీగా వుంది. వైరా మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన వీరు గత కొంతకాలంగా హైదరాబాదులోనే ఉంటున్నారు. సొంత గ్రామానికి వెళుతుండగా గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది.

## నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహన్ అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి స్పెషల్ డ్రైవ్ లు చేపట్టాం. నకిలీ విత్తనాలు విక్రయించి రైతుల ను మోసాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపడుతున్నాం. నకిలీ విత్తనాల పై జిల్లా అగ్రికల్చరల్ అధికారులతో సమావేశాలు నిర్వహించారు,

# 52 అడుగులతో పంచముఖ ఆంజనేయస్వామి

**హైదరాబాద్ :**

వినాయక చవితి దగ్గర పడుతున్నందన ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ నిర్మాణానికి రోజున అంకురార్పణ జరిగింది. నిర్జల ఏకాదశి పురస్కరించుకుని ఖైరతాబాద్ మహాగణపతి ఏర్పాటు కోసం కర్రపూజను సాయంత్రం 5 గంటలకు నిర్వహించారు. ఈ పూజతో గణనాథుడి విగ్రహ నిర్మాణ పని ప్రారంభమైంది. ఈ ఏడాది 51 అడుగుల ఎత్తైన మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు. ఆలాగే వచ్చేవారం వినాయకుడికి సంబంధించిన పోస్టర్ ను రిలీజ్ చేయనున్నట్లు ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ తెలిపింది. గత ఏడాది పంచముఖ మహాలక్ష్మి గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఎడమవైపున శ్రీ తిశక్తి మహా గాయత్రి దేవి, కుడి వైపున శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది 50 అడుగుల ఎత్తులో నిర్మించారు. ఖైరతాబాద్ గణేషుడిని గత ఏడాది తొలిసారి మట్టితో రూపొందించారు. ఈ సారి కూడా మట్టి విగ్రహమే ఏర్పాటు చేశారు. వినాయక చవితి పండుగను తెలంగాణలో ఘనంగా నిర్వహిస్తారు. గణేష్ చవితి అనగానే రాష్ట్ర ప్రజలకు గుర్తొచ్చేది హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ గణేషుడే. ప్రతి ఏడాది భిన్నమైన రూపాల్లో భక్తులకు దర్శనమిస్తూ ఆకట్టుకునే ఆ మహాగణపతి.. ఈ ఏడాది కూడా భక్తులను అనుగ్రహించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈసారి ఖైరతాబాద్ మహాగణపతి మట్టితో తయారు చేయనున్నారు. మట్టి విగ్రహం కావడంతో మొదట ఐరన్ ఫ్రేమ్‌తో అవుట్‌లైన్ తయారు చేస్తారు. అనంతరం దానిపై గడ్డిని మట్టితో కలిపి నారలాగా తయారుచేసి ఐరన్ చుట్టూ ఔట్ లుక్ కోసం అంటిస్తారు. దానిపై టన్నుకు పైగా సుతిలి తాడును చుడతారు. దానిపై మట్టితో రూపు రేఖల్ని తీర్చి దిద్దుతారు. ఆ తర్వాత గాడా క్లాత్‌పై పల్చటి మట్టిని పూసి ఫినిషింగ్ పనులు పూర్తి చేసి.. వాటర్ పెయింట్స్ వేయడంతో మట్టి వినాయకుడు పూర్తిస్థాయిలో పూర్తవుతుంది. విగ్రహాన్ని నిమజ్జనం చేయడంలోనూ ఇబ్బందులు తలెత్తవని నిర్వాహకులు చెబుతున్నారు. 1954లో ఒక్క అడుగుతో ప్రారంభమైన గణేశుడి చరిత్ర 60 అడుగుల ఎత్తు వరకు కొనసాగింది. గడిచిన 67 సంవత్సరాల్లో ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ పీవోపీ గణపతిని విభిన్న రూపాల్లో ప్రతిష్టిస్తూ వస్తున్నారు. 67 సంవత్సరాలుగా ఖైరతాబాద్ మహా గణపతి పీవోపీ ద్వారా రూపుదిద్దుకుంటున్నాడు. గత ఏడాది మొట్ట మొదటిసారిగా మట్టితో శ్రీ పంచముఖ మహాలక్ష్మి గణపతిని ప్రతిష్టించారు. ఈ సారి ఏ రూపంలో దర్శనమివ్వబోతున్నారో వచ్చే వారంలో ప్రకటించనున్నారు.

# జగన్ ఢిల్లీ వెళితే అవినాష్ కు బెయిల్

**రాజమండ్రి :**

రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనలో విధ్వంసం పెరిగిపోయిందని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి అరాచకాలకు రాష్ట్ర ప్రజలు సెలవు చెప్పాలని చూస్తున్నారని అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు.సీఎం జగన్ కడప స్టీల్ ప్లాంట్ కు మూడోసారి శంకుస్థాపన చేశారని గోరంట బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డికి మళ్లీ పెళ్లి గుర్తుకు వచ్చిందని విమర్శించారు. న్యాయ వ్యవస్థను, మీడియాను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని గోరంట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ భరత్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని వదిలేసి రాజమహేంద్రవరం నియోజకవర్గానికే పరిమితం అయ్యారని విమర్శించారు. మహానాడు బ్యానర్లు కట్టుకుంటే మధ్యలో ఎంపీ భరత్ దూరి వైసీపీ ఫ్లెక్సీలు కడుతున్నారని అన్నారు. తిరిగి మా మీదే కేసులు పెడుతున్నారని గోరంట్ల చెప్పుకొచ్చారు. రాజమహేంద్రవరంలో అధికారులతో కలిసి ఎంపీ ఆటలాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు చుట్టూ లేకుండా వైసీపీ నేతలు ఎవరైనా బయటకు రాగలరా అంటూ సవాల్ విసిరారు. ఇటీవల రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో జరిగిన టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆతిథ్యం ఇవ్వడంలో తెలుగు దేశం పార్టీని మించింది లేదని అన్నారు. టీడీపీ తొలి విడత మేనిఫెస్టోని ప్రజలు ఆదరిస్తారని.. దసరాకి పూర్తి స్థాయి మేనిఫెస్టో వస్తుందని చెప్పారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపైనా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లినప్పుడల్లా అవినాష్ రెడ్డి కేసు విషయం బ్రేకులు పడుతూనే ఉందని ఆరోపించారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తారా అని గోరంట్ల నిలదీశారు. అవినాష్ రెడ్డి కేసు అంతులేని కథ అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా స్పందించిన వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.. న్యాయం, ధర్మం తేలిందని వ్యాఖ్యానించారు. బెయిల్, ముందస్తు బెయిల్ అనేది సాధారణంగా జరిగేదే అని.. కానీ అవినాష్ రెడ్డి అంశంలో వచ్చిన తీర్పు ప్రత్యేకమని పేర్కొన్నారు. అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు సంబంధించి ఓ వర్గం మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం జరుగుతున్నట్లు చెప్పారు. కొందరు వ్యక్తులు న్యాయమూర్తులపైనా కామెంట్ చేస్తున్నారని తెలిపారు. సీబీఐ విచారణను సైతం ప్రభావం చేసే ప్రయత్నం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. నిజాయితీపరులపై అమానుషంగా ప్రవర్తిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కోర్టులు టీడీపీకి అనుకూలంగా తీర్పు ఇస్తేనే ప్రజాస్వామ్యం గెలిచినట్లా అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

# కామ్రేడ్లతో ఎలా... ముందుకు

**హైదరాబాద్ :**

వచ్చే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎంతో పొత్తు విషయంపై ప్రస్తుతం బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వ్యూహాత్మక మౌనం దాల్చారు. అసలు వారితో పొత్తు ఉంటుందా? లేదా? అన్న విషయంపై కూడా క్లారిటీ లేదు. సీట్లపై ఇప్పుడే క్లారిటీ ఇస్తే కామ్రేడ్లు సైతం దూరమవుతారేమోనని కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం సీఎం కేసీఆర్‌తో అపాయింట్ మెంట్ కోసం సీపీఐ, సీపీఎం నేతల ఎదురు చేస్తూన్నారు. 2014, 2018లో ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేసింది. మునుగోడు బైపోల్‌లో మాత్రం కమ్యూనిస్టుల మద్దతు కోరింది. ఆ నియోజక వర్గంలో సీపీఎం, సీపీఐ గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ఉండటంతో అనూహ్యం పొత్తులకు తెరలేపింది. అనంతరం రాబోయే ఎన్నికలకు సైతం బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటామని వామపక్షాల నేతలు ప్రకటించారు.

వామపక్షాలు ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో బలంగా ఉన్నారు. గెలుపోటములను ప్రభావితం చేసేస్థాయిలో ఉన్నారు. ఈ మూడు జిల్లాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ సైతం బలంగా ఉంది. అయితే అన్ని నియోజకవర్గాలు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పటిష్టమైంది. రాబోయే ఎన్నికల్లో తిరిగి గెలుస్తామని పార్టీ అధినేత కేసీఆర్‌తోపాటు సిట్టింగ్ లు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ సర్వేల్లో సైతం వెల్లడైంది. దీంతో వామపక్షాల పొత్తుతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తే కొన్ని సిట్టింగ్ స్థానాలను వదులుకోవాల్సి వస్తుంది. కొత్తగూడెం, వైరా, పాలేరు, మధిర, భద్రాచలం, దేవరకొండ, మిర్యాలగూడ, మునుగోడు, నల్లగొండ, నకిరేకల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో వామపక్షాలు బలంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గాలను కేసీఆర్ ముందు ప్రపోజల్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే మధిర, భద్రాచలం మినహా.. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో సిట్టింగ్ స్థానాలను వదులుకొనేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా లేరని సమాచారం. ఖమ్మం జిల్లాల్లో మాజీ ఎంపీ పొంగులేటి ప్రభావం ఉంటుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జూపల్లి ప్రభావం కూడా కొంతమేర ఉంటుంది. దీంతో వీరు ఏ పార్టీలో చేరబోతారనే విషయంపై క్లారిటీ వచ్చాక కమ్యూనిస్టులతో పొత్తు విషయం ఆలోచించే చాన్స్ ఉందని సమాచారం.

# ఘనంగా జేఎన్టీయూ స్నాతకోత్సవం

**కాకినాడ :**

కాకినాడలోని జేఎన్టీయూ తొమ్మిదో స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. పోలీసు బలగాలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ కులపతి హోదాలో పాల్గొన్నారు. ఉదయం నుంచి వర్సిటీలో పతకాలు అందుకోవడానికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో విశ్వ విద్యాలయ ప్రాంగణం అంతా సందడిగా మారింది. గ్రాడ్యుయేషన్ డే అంటే యూనివర్సిటీతో సంబంధం ముగించడం కాదని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. ఇంటర్నల్ స్టూడెంట్ యూనివర్సిటీని విడిచి పెట్టి ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నారని, శాస్త్రవేత్తలు ప్రపంచాన్ని అధ్యయనం చేస్తే ఇంజినీర్లు నవ ప్రపంచాన్ని సృష్టిస్తారన్నారు. సైన్స్ రంగంలో పీహెచ్ డీ లు పొందిన వారి సంఖ్యలో యూఎస్, చైనా తర్వాత మనదేశం మూడవ స్థానంలో నిలిచిందని చెప్పారు. స్టార్టప్స్ సంఖ్య పరంగా 3వ స్థానంలో ఉన్నామన్నారు. జీవితంలో గొప్ప సంతృప్తి ఏదైనా ఉందంటే.. అది సమాజానికి తిరిగి ఇవ్వడం ద్వారానే వస్తుందన్నారు. దాదాపు 20 నిముషాల పాటు గవర్నర్ ప్రసంగించారు. వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ప్రేరణ కలిగించేలా ప్రసంగం సాగింది. అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా జేఎన్టీయూ కాకినాడ స్థిర పడిందన్నారు. ఇటీవలే న్యాక్ ఏప్లస్ గుర్తింపు పొంది మరింత ఖ్యాతి సాధించిందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం దాదాపు రూ.30 వేల నుంచి రూ.40వేల కోట్ల వరకూ వెచ్చిస్తోందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తున్నామని మంత్రి బొత్స వివరించారు. విద్యకు పెట్టిన పెట్టుబడి ఎప్పటికీ వృథా కాబోదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. పిల్లల చదువు బాగుంటే రేపు వారి కుటుంబాలు, గ్రామాలు, రాష్ట్రం, దేశం పరిస్థితి కూడా చాలా బాగుంటుందని అన్నారు. జేఎన్టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రసాద రాజు వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థులకు బంగారు పతకాలు, పీహెచ్ డీలు ప్రధానం చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ వంగా గీత, శాసన సభ్యులు ద్వారం పూడి చంద్రశేఖర రెడ్డి, కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, వర్సిటీ ఉన్నత ఉద్యోగులు ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

# దమ్ముంటే మీ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పండి

**హైదరాబాద్ :**



ప్రతిపక్ష పార్టీలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలకు కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ కన్నా ఉత్తమ పాలన ఏ రాష్ట్రంలో ఉందో చెప్పాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌కు దమ్ముంటే ఆ పార్టీల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలని మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో 90 నుంచి 100 స్థానాలు గెలుస్తామన్నారు కేటీఆర్. మరోసారి కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన కేటీఆర్.. ఆ రెండు పార్టీలపై ఘాటైన విమర్శలే చేశారు.తెలంగాణ కన్నా మెరుగైన మోడల్ రాష్ట్రాన్ని చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర గత 10 సంవత్సరాలలో నీళ్లు, నిధులు, నియామకాలన్న స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అందులో విజయం సాధించిందని.. సమగ్ర, సమతుల్య, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధిని సాధించిందన్నారు. విద్యా వైద్య రంగంలో తెలంగాణ అద్భుతమైన మార్పులు తీసుకురాగలిగిందన్నారు.వైద్య రంగంలో నూతన వైద్యశాలలో మెడికల్ కాలేజీలతో సమగ్రమైన మార్పు చెందిందన్నారు. నూతన పాఠశాలలో, గురుకులాల ఏర్పాటు, మనఉరు మన బడి వంటి కార్యక్రమాల ద్వారా విద్యారంగంలో గుణాత్మకమైన మార్పు సాధ్యమైందన్నారు. గ్రామీణ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, అగ్రవర్గాలు, అణగారిన వర్గాలు.. ఇలా ఎలాంటి భేదం లేకుండా సమ్మిళిత అభివృద్ధి జరుగుతున్నదన్నారు.తెలంగాణలో పరిపాలన సంస్కరణలు దేశంలో ఎక్కడా లేనంత వేగంగా ముందుకు పోతున్నాయని అన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ ప్రస్తుతమైన తనదైన మార్క్ వేయగలిగిందని అన్నారు. తెలంగాణ అచరిస్తుందే.. ఇప్పుడు దేశం అనుసరిస్తుంది అన్నది ఈ రోజు నినాదంగా మారిందన్నారు.ప్రతిపక్షాలకు పని లేకుండా పోయిందని. ఈ రోజు తెలంగాణకు ప్రాబ్లమ్ అఫ్ ప్లెంటీ మొదలైంది. ఒకప్పుడు పంటలు పండని చోట నేడు దాన్యం ఎక్కువైన పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి పక్షాలకు పనిలేక తొమ్మిది ఏళ్లుగా అసత్య అరోపణలతో వాగుతున్నారని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఒక్కసారి కూడా హేతు బద్దంగా, రుజువులతో మాట్లాడలేక పోయారని.. దశాబ్దం పూర్తి సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు మంత్రి కేటీఆర్.చేతిలో ఉన్న రూపాయిని పారేసి చిల్లర ఏరుకోవద్దని.. తెలంగాణ కాదని చిల్లర రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు పట్టించుకోరన్న విశ్వాసం ఉన్నది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిపాలనను బేరీజు వేసుకోవాలని అన్నారు.ఎలాంటి పరిమితులు లేకుండా పండించిన పూర్తి ధాన్యాన్ని కొంటున్న రాష్ట్రం దేశంలో ఇంకొకటి ఎక్కడైనా ఉన్నదా.. దమ్ముంటే కాంగ్రెస్, బిజెపి జాతీయ నాయకులు తెలంగాణ కన్నా ఉత్తమ పరిపాలన తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలో అందిస్తున్నామని చెప్పాలన్నారు. తెలంగాణ కన్నా మంచి మాడల్ చూపించాలని సవాల్ విసిరారు.ఈ రెండు పార్టీలు 75 సంవత్సరాలు చేయని పనిని, కేవలం 9 సంవత్సరాలు చేసి చూపిస్తున్నామని అన్నారు. ఆ రెండు పార్టీల పరిపాలన కొత్త సీసాలో పాత సారా మాదిరి ఉంటుందన్నారు. కేంద్రమంత్రులు టాయిలెట్స్, రైల్వే స్టేషన్లలోని లిఫ్ట్ లు ఒపెన్ చేస్తున్నారు. మేము ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టులు కడుతున్నాం.

# రైల్వే ట్రాక్ పనులను పరిశీలించిన మంత్రి హరీష్ రావు

**సిద్ధిపేట**

సిద్ధిపేట శివారు మందపల్లి నుంచి రైల్వే ట్రాక్ లైను పనులు క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్ రావు గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, రైల్వే శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమరాజు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్ధన్ బాబు, సిద్ధిపేట ఆర్డీఓ రమేశ్ బాబు, ఇతర అధికార యంత్రాంగంతో కలిసి క్షేత్రస్థాయి రైల్వే ట్రాక్ పనులను మంత్రి పరిశీలించారు. సిద్ధిపేటకు తొందరలోనే రైలు కూత వచ్చేలా యుద్ధప్రాతిపదికన రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేయాలని రైల్వే శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. సిద్ధిపేట రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల్లో జాప్యం జరగొద్దని, పనుల వేగం పెంచాలని రైల్వే శాఖ అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్ కు మంత్రి సూచించారు. దుద్దెడ-సిద్ధిపేట వరకూ రైల్వే ట్రాక్ నిర్మాణ పనులలో భాగంగా చేపట్టిన ట్రాక్ నిర్మాణ పనులు గురించి మంత్రికి రైల్వే శాఖ అధికారులు వివరించారు. దుద్దెడ-సిద్ధిపేట రైల్వే ట్రాక్ పనులలో భాగంగా మందపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ జాప్యం పై ఆరా తీసి, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని రైల్వే శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు.

# ఆషాఢ బోనాలకు ముందే ఆర్థిక సహాయం

**హైదరాబాద్ :**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా జరిగే ఆషాఢ బోనాల ఉత్సవాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 15 కోట్లు కేటాయించినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం వారం రోజుల్లో ఆలయ కమిటీలు దరఖాస్తులు అందజేయాలని ఆయన సూచించారు. బోనాల ఉత్సవాల కోసం దేవాదాయ శాఖ పరిధిలో లేని దేవాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. బోనాల నిర్వహణ కోసం ప్రతి ఏటా దేవాదాయ శాఖ పరిధిలోని లేని దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. బోనాల పండుగకు ముందే ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బోనాలను రాష్ట్ర పండుగగా కేసీఆర్ ప్రకటించారని తెలిపారు.రాష్ట్రంలో గోల్కొండ బోనాలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 22న గోలొండలో బోనాలు ప్రారంభం అవుతుండగా, జులై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, 16న ఓల్డ్ సిటీ బోనాలు జరుగుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వివరించారు. ప్రతి ఏటా తరహాలో ఈ ఏడాది కూడా ఆషాఢ బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# ఏకంగా కోచింగ్ సెంటర్‌కే ప్రశ్నాపత్రాలు అమ్మకం

**హైదరాబాద్ :**

తెలంగాణలో సంచలనం రేపిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ఇప్పటికే 43 మందిని అరెస్టు చేయగా.. 37 మందిని శాశ్వతంగా డీబార్ చేశారు. తాజాగా మరో 13 మందిని కూడా భవిష్యత్తులో ఏ నియామక పరీక్షకు కూడా హాజరుకాకుండా కమిషన్ డీబార్ చేసింది. దీంతో డీబార్ అయిన వారి సంఖ్య 50కి చేరింది.ఈ కేసులో ఇప్పటికే నిందితుడిగా అరెస్టయిన విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ రమేష్.. పలువురు అభ్యర్థులకు ప్రశ్నపత్రాలు అమ్మి, వారి నుంచి భారీ మొత్తంలో వసూలు చేసినట్లు సమాచారం. ఏఈఈ, డీఏవో పరీక్షకు సంబంధించిన సమారు 25 ప్రశ్నపత్రాలను రమేష్ విక్రయించినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఏఈఈ పరీక్షలో ఏడుగురు అభ్యర్థులకు పరీక్ష హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జట్స్ ద్వారా డీఈ రమేష్ సమాధానాలు అందించినట్లు సిట్ అధికారులు తెలిపారు.వరంగల్‌లో కోచింగ్ సెంటర్ నడుపుతున్న రమేష్ ప్రశ్నాపత్రాన్ని దాదాపు 20 మంది అభ్యర్థులకు విక్రయించినట్లు పోలీసులు రిపోర్టులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో రమేష్ పాత్రపై సిట్ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. దీనిలో భాగంగా అతని ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్న అభ్యర్థులందరి వివరాలను సేకరిస్తున్నారు. దర్యాప్తు అనంతరం డీబార్ అయ్యేవారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సిట్ అధికారులు పేర్కొన్నారు.

# జూన్ 3 నుంచి ఏపీపీఎస్సీ

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూన్ 3 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఎంపిక చేసిన పది జిల్లాల్లోని 11 కేంద్రాల్లో గ్రూప్-1 ప్రధాన పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ వెల్లడించారు. జూన్ 3 నుంచి 10వ తేదీ (4వ తేదీ మినహా) వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు జరుగుతాయి. ఉదయం 8.30 గంటలకే పరీక్ష కేంద్రాలలోకి అనుమతిస్తారు. 9:30 గంటలలోగా అభ్యర్థులు తమ గదులకు వెళ్లాలి. ఆ తర్వాత 15 నిమిషాల వరకు లోనికి అనుమతిస్తారు. 9.45 నిమిషాలు దాటితే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించరు.మెయిన్స్ పరీక్షలు రాసేందుకు దాదాపు 6,455 మంది అర్హత సాధించారన్నారు. గతంలోలా ట్యాబ్‌లలో కాకుండా ఈసారి నేరుగా ప్రశ్నాపత్రాలు చేతికి అందించనున్నట్లు వెల్లడించారు.

# నేలకు దిగొస్తున్న భూముల ధరలు

**హైదరాబాద్ :**

జీవో 111 ఎత్తివేత అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఆంక్షలను ఎత్తివేస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోవటంతో భూముల ధరలతో పాటు రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్న చర్చ వినిపిస్తోంది.జీవో రద్దుకు కేబినెట్ ఆమోదం తెలపటంతో84 గ్రామాల పరిధిలో సంబరాలు మిన్నంటు తున్నాయి. తమ ప్రాంతం ఇక అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తుందని స్థానికులు అభిప్రాయపడుతుంటే.... ప్రతిపక్ష పార్టీలు, పర్యావరణవేత్తలు, ప్రజాసంఘాలు జీవో 111 ఎత్తివేతను ఖండిస్తున్నాయి. కేవలం రియల్ దందా కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. మరోవైపు రద్ద నిర్ణయం ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంపై గట్టి ప్రభావం పడినట్లు అయింది. భూములు కొనుగోళ్లు, ఫ్లాట్లు, ఇండ్ల కొనుగోళ్లు దూకుడుకు కూడా బ్రేకులు పడినట్లు అయిందన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి. జీవో 111 రద్దు నిర్ణయంతో చాలా ప్రాంతాల్లో రియల్ రంగం డీలాపడిపోయింది. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో ఫ్లాట్ల కొనుగోళ్లు పెద్దగా జరగటం లేదు. ఇక నగరంలోని చాలా చోట్ల నిర్మించిన ఫ్లాట్ల అమ్మకాలు కూడా తగ్గిపోయినట్లు నిపుణులు అంచనాలు వేస్తున్నారు. చాలాచోట్ల క్రయవిక్రయాలు కూడా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. హెచ్ఎండీఏ వేలం వేస్తున్న భూములకు కూడా ఆదరణ తగ్గిపోయింది. భూములపై పెట్టుబడి పెట్టాలనుకునేవారు వెనక్కి తగ్గుతున్నారు. ఇక ప్రభుత్వ లెక్కలు చూస్తే... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూములు క్రయ విక్రయాలపై దాదాపు రోజుకు 40 కోట్ల ఆదాయం వస్తే... ప్రస్తుతం 40 కోట్లు వస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కొత్త వెంచర్లు ఉండగా.. ప్లాట్లు సేల్స్ కావటం లేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇన్ సిటీలో అధిక ధరలు ఉండటంతో పాటు శివారు ప్రాంతాల్లో కూడా అదే పరిస్థితి ఉండటంతో... కొత్తగా కొనేవారి చూపు 84 గ్రామాల వైపు మళ్లిందన్నటాక్ వినిపిస్తోంది. దాదాపు లక్ష ఎకరాల భూమి నిర్మాణ రంగంలోకి వస్తుండటంతో... ఇక్కడ పెట్టుబడులు పెట్టే ఆలోచనలో చాలా మంది ఉన్నట్లు అంచనా. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు ఆసక్తి చూపే అవకాశం ఉందని తెలుస్తోంది.గత కొంత కాలంగా శివారు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను వేలం వేస్తోంది హెచ్ఎండీఏ. ఫలితంగా భారీగా ఆదాయాన్ని ఆర్జిస్తోంది. పలుచోట్ల గజం ధర లక్ష రూపాయలు దాటిన పరిస్థితులు కూడా కనిపించాయి. ఇప్పుడు చూస్తే వేలంలో అలాంటి స్పందన కనిపించటం లేదు. ఫేజ్ 1లో పరిస్థితితో పోల్చితే ఫేజ్ 2లో కొనుగోళ్లు దారులు ఆసక్తి చూపటం లేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక కోకాపేటలో కూడా భూముల ధరలు సగానికి పడిపోయే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా జీవ 111 ఎఫెక్ట్ రియల్ ఎస్టేట్ రంగంపై గట్టిగా ప్రభావం చూపినట్లు అర్థమవుతోంది.రాబోయే రోజుల్లో చాలా ప్రాంతాల్లోని ధరలు కూడా తగ్గే అవకాశం కనిపిస్తోంది.

# బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవతరణ వేడుకలు

**హైదరాబాద్ :**

తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని బీఆర్ఎస్, అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీలు ఉవ్విలూరుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా రాజకీయంగా వాడుకు నేందుకు పావులు కదుపుతున్నాయి. అందులో భాగంగా.. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవతరణ వేడుకలను వ్యూహాత్మకంగా వాడుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను వైభవోపేతంగా, ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. గ్రామ స్థాయి నుంచి రాజధాని హైదరాబాద్ వరకు జూన్ 2 నుంచి 21 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు.తాజాగా.. రాష్ట్ర ఆవతరణ వేడుకల నిర్వహణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక నిర్ణయం వెల్లడించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం తరుపున గోల్కొండ కోటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ గవర్నర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఏం చేసిందో వివరించేందుకు హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేస్తామన్నారు. కిషన్ రెడ్డి నిర్ణయం ప్రస్తుతం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ స్ట్రాటజీ ప్రకారం రాష్ట్ర ఆవతరణ వేడుకలు కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని చెబుతోందని రాజకీయ విశ్లేషకులు అంటుకున్నారు. రాష్ట్రంలో బలం పుంజుకు నేందుకు గాను గతేడాది అధికారికంగా రాష్ట్ర విమోచన దినోత్సవం నిర్వహణకు కేంద్రం నిర్ణయం తీసుకుందని ఎన్నికల ఏడాది కావటంతో ఈసారి రాష్ట్ర అవతరణ వేడుకలను వాడుకోవాలని చూస్తోందని చెబుతు న్నారు. కర్ణాటకలో అధికారాన్ని కోల్పో యిన బీజేపీకి.. ప్రస్తుతం తెలంగాణలో ప్రతికూల వాతావరణం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రభావం కొంత మేరైన తగ్గించుకు నేందుకు కేంద్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ఆవతరణ వేడుకలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి ప్రకటించారని అంటున్నారు. ఇక దక్షణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని గత కొంతకాలంగా నేతలు విమర్శలు గుపిస్తున్నారు. సౌత్ స్టేట్స్‌పై కేంద్రానికి సవతి తల్లి ప్రేమ అని మండి పడుతున్నారు. మంత్రి కేటీఆర్ సైతం ఇటీవల వరుస ట్వీట్లు చేశారుఅయితే విమర్శలకు చెక్ పెట్టేలా కిషన్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. కేంద్రం అన్ని రాష్ట్రాలను సమానంగానే చూస్తోందని.. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్‌ను దక్షిణాది రాష్ట్రమైన తమిళ నాడు నుంచి తయారు చేయించామని చెప్పారు. తమిళనాడు నుంచి వచ్చిన పీఠాది ,పతుల నుంచే కొత్త పార్లమెంట్ భవనంలో ప్రత్యేక పూజలు జరిపించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇలా పక్కా ప్రణాళికతో బీజేపీ ఎన్నికలకు సమాయత్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటుండగా అవి ఏ మేరకు వర్కౌటవుతాయో వేచి చూడాలి మరి.

# ఇవాళ్టి నుంచి రాష్ట్రావతారణ దినోత్సవాలు

**హైదరాబాద్ :**

తెలంగాణ దశాబ్ది వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 2న ముఖ్యమంత్రి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రవతరణ వేడుకలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రవతరణ దశాబ్ది వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 2వ తేదీన సిఎం చేతుల మీదుగా దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు సచివాలయంలో జెండా ఆవిష్కరిస్తారు. ఉత్సవాల నిర్వహణ కోసం అన్ని శాఖల ఉన్నతాధికారులకు ఆహ్వాన పత్రికలు పంపారు.తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2న హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభమవుతాయి.శుక్రవారం ఉదయం గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి సీఎం నివాళులర్పిస్తారు. 10.30 గంటలకు సచివాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం రాష్ట్ర పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో దశాబ్ది ఉత్సవ సందేశమిస్తారు.ఆ సమయంలో జిల్లాల్లోనూ మంత్రుల ఆధ్వర్యంలో పతాక వందనం, దశాబ్ది ఉత్సవ సందేశ కార్య క్రమాలు జరుగుతాయి. సచివాలయంలో నిర్వహించనున్న కార్యక్ర మాల్లో అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాది ,పతులు, సిబ్బంది హాజరు కావాలని సీఎస్ శాంతికుమారి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అన్ని శాఖల విభాగాధిపతులకు సీఎస్ కార్యాలయం నుంచి ఆహ్వాన పత్రికలు పంపారు.అధికారులు, సిబ్బంది సచివాలయంలోకి ప్రవేశించడానికి వీలుగా ఎంట్రీ కార్డులను కూడా వాటికి జత చేశారు. ఉద్యోగులందరు ఆహ్వాన కార్డు, గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఆదేశించారు. ఉదయం 9 గంటలకల్లా సచివాలయానికి చేరుకొని, 9.30 గంటల్లోగా తమ స్థానాల్లో కూర్చోవాలని సూచించారు. సకాలంలో సచివాలయానికి చేరేందుకు వీలుగా తమ కార్యాలయాల్లో ఉదయం 7.30 గంటలకే జాతీయ పతాకావిష్కరణ పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు .హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్ణయించింది. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి జూన్ 2న ఉదయం 6.30 గంటలకు కోటలో జాతీయ పతాకాన్ని ఎగరేయనున్నట్లు తెలుస్తోంది.అదే రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. ఈ మేరకు గాయకుడు శంకర్ మహదేవన్, జానపద గాయని మంగ్లీ తదితరులను ఆహ్వానించారు. గతేడాది సెప్టెంబరు 17న కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు.

# కల్తీ విత్తనాలకు “చెక్” పడేనా

**ఖమ్మం**

పంట కాలం మొదలవుతుందంటే కల్తీ, నకిలీ విత్తనాలే అసలువి అంటూ వ్యాపారులు, ఏజెంట్లు రైతన్నపై ఒత్తిడి తెస్తారు. కాగా అక్రమాలకు ప్రస్తుతం టాస్క్?ఫోర్స్?ఆఫీసర్లు, పోలీసులు చెక్? పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందుకు ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఆఫీసర్ల టాస్క్?ఫోర్స్? టీమ్? ఇటీవల ఖమ్మం నగరంలోని విత్తన షాపులపై దాడులు చేసింది. సుందర్? టాకీస్ ?రోడ్?లోని అగ్రిహట్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్?షాపులో తనిఖీ చేయగా అత్యధిక డిమాండ్?ఉన్న యూఎస్7069 అనే రకం పత్తి విత్తనాలను అక్రమంగా బెంగళూరుకు తరలించినట్టు గుర్తించారు. దాదాపు 3వేల విత్తన ప్యాకెట్ల విలువ రూ.25.60 లక్షలు ఉంటుందని ఆఫీసర్లు లెక్కగట్టారు. ట్రాన్స్ పోర్ట్ ద్వారా కర్ణాటకకు తరలించినట్టు ఎంక్వైరీలో తేలింది. దీనిపై టాస్క్ ఫోర్స్ ఆఫీసర్లు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, విత్తన డిస్ట్రిబ్యూటర్?మీద కేసు నమోదు చేశారు. జిల్లాపై స్పెషల్? ఫోకస్...జిల్లాలో నకిలీ, కల్తీ విత్తనాలకు చెక్ పెట్టేందుకు ఆఫీసర్లు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఏటా కొందరు వ్యాపారులు రాత్రివేళల్లో గ్రామాల్లో రైతులకు నేరుగా విత్తనాలు అమ్మేందుకు తిరుగుతుంటారు. దళారులు, గ్రామాల్లో ఉండే పెద్ద రైతులతో పరిచయాలు పెంచుకుని, బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లను చూపిస్తూ కల్తీ విత్తనాలను అంటగడుతుంటారు. ఇదే సమయంలో కొందరు షాపులు నిర్వహించే లైసెన్స్ దారులు కూడా డబ్బుల కోసం ఇలాంటి దందాలు చేస్తుంటారు. వాటిని కొనుగోలు చేసిన రైతులు పంటకు పూత రాక, కాయలేక, చివరకు మోసపోయామని గుర్తిస్తుంటారు. ఇది ఏటా రొటీన్ గా జరిగేదే. అయితే ఇలాంటి తంతుకు ఈసారి ఆఫీసర్లు బ్రేక్?పెట్టినట్టే కనిపిస్తోంది. వ్యవసాయ శాఖ ఆఫీసర్లు, పోలీసులతో కలిసి ఏర్పాటు చేసిన టాస్క్?ఫోర్స్?టీమ్?ల తనిఖీలు, రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా అధికారులు రైతులను చైతన్య పరిచే ప్రయత్నం చేస్తున్నారు. చెక్?పోస్టుల వద్ద గట్టి నిఘా...ఖమ్మం జిల్లాను ఆనుకొని ఏపీ, ఛత్తీస్ గడ్ రాష్ట్ర సరిహద్దులున్నాయి. ప్రధానంగా ఏపీ నుంచి జిల్లాలోకి ఫేక్?సీడ్స్? రాకుండా చెక్?పోస్టుల వద్ద నిఘా పెంచారు. అయితే వాహనాల ద్వారా కాకుండా వ్యాపారులు కొత్త మార్గాలు వెతుకుతున్నారు. కొరియర్, ట్రాన్స్ పోర్టు ద్వారా విత్తనాలను పంపిస్తున్నారు. ఇటీవల ఖమ్మంలోనూ ఇదే తరహాలో ఓ ఘటన వెలుగు చూసింది. డిమాండ్?ఉన్న కంపెనీ విత్తనాలను ట్రాన్స్ పోర్ట్ ద్వారా బ్లాక్?మార్కెట్ కు తరలించినట్టు గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు. గతేడాది ముదిగొండ మండలం లో కొందరు రైతులు నకిలీ మక్క విత్తనాలు పెట్టడంతో దాదాపు30 ఎకరాల్లో పంట నష్టపోయారు. దీంతో ఈసారి అలాంటి ఘటనలు రిపీట్ కాకుండా ఆఫీసర్లు చర్యలు తీసుకుంటు న్నారు. ఇటీవల కలెక్టర్ వీపీ గౌతమ్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ ఆఫీసర్లు, పోలీసులు, విత్తన కంపెనీల ప్రతినిధులతో సమీక్ష జరిగింది. ఆ తర్వాత డివిజన్ల వారీగా పోలీసులు కూడా మీటింగ్స్ పెట్టి విత్తన షాపుల్లో అవకతవకలు జరగకుండా చూస్తున్నారు. ఎప్పటికప్పుడు రికార్డుల తనిఖీ చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు నేరుగా గ్రామాల్లో విత్తనాలు అమ్మకుండా కట్టడి చేయగలిగితే సక్సెస్?అయినట్టేనని ఆఫీసర్లు భావిస్తున్నారు...

## ప్రణాళికాబద్దంగా రోజువారీ కార్యక్రమాలు నిర్వహించి

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

ప్రణాళికాబద్ధంగా రోజువారీ కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం ప్రగతిభవన్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ట్.ఎస్.దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.... రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి రోజూ నిర్వహించు కార్యక్రమాలను ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని, కార్యక్రమం మొదలు నుంచి ముగింపు వరకు ప్రతి అంశాన్ని ముందుగా ఎవరు, ఏ కార్యక్రమాలు నిర్వహించాలి అనే అంశం నిర్ధారించుకొని, విధులను కేటాయించుకొని, ఎటువంటి లోటు పాట్లు లేకుండా, ప్రశాంతంగా కార్యక్రమం విజయ వంతంగా పూర్తి చేయాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్లక్ష్యం కనబర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యక్రమంతో పాటు, ప్రత్యేకంగా జూన్ 3న రైతు దినోత్సవం, జూన్ 7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్



తెలిపారు. జిల్లాలో ఉన్న 45 రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించాలని, వ్యవసాయ అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఓ, తహసిల్దార్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు.రైతు వేదిక క్లస్టర్ పరిధిలో ఉన్న 3, 4 గ్రామాల నుంచి రైతులను ట్రాక్టర్, ఎడ్ల బండ్లలో ర్యాలీ లాగా ఉదయం 10 గంటల లోపు రైతు వేదికలను చేరుకోవాలని, వ్యవసాయ శాఖలో సాధించిన ప్రగతి గ్రామాల వారీగా రైతులకు తెలియ జేయాలని, రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ మొదలగు వివిధ పథకాల ద్వారా ప్రతి రైతుకు జరుగుతున్న లబ్ది, యాసంగి లో ముందస్తు సాగు ప్రణాళిక, ఆయిల్ పామ్ సాగు కు ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీల పై ప్రత్యేకంగా వివరించాలని కలెక్టర్ తెలిపారు. రైతుబంధు సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల తో సమన్వయం చేసుకుంటూ రైతులను సమీకరించాలని, క్లస్టర్ వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని, రైతు వేదిక దగ్గర ఏర్పాట్లు ప్రత్యేకంగా పరిశీలించాలని, పరిసరాల పరిశుభ్రత, భోజన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ఎక్కడా తోపులాటలు జర్గకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ తెలిపారు. భోజనం సుచి,శుభ్రతతో రుచిగా ఉండాలని, ఓపికతో ఉండే వారు వడ్డించేలా చూడాలని అన్నారు.జూన్ 7న సాగునీటి దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వేడుకలు నిర్వహించాలని, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు ఘనంగా చాటాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 8న నిర్వహించు ఊరూరా చెరువుల పండుగ కోసం ప్రజా ప్రతినిధులను సంప్రదించి ప్రతి గ్రామంలో పెద్ద చెరువు ఎంపిక చేయాలని, చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో వేడుకలు, భోజన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని , బతుకమ్మ, బోనాలు, సాంస్కృతిక కార్య క్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలని, కట్ట మైసమ్మ పూజ చేయాలని కలెక్టర్ తెలిపారు. చెరువు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన మార్పు, పెరిగిన మత్స్య సంపద, పంటలు విస్తీర్ణం తదితర అంశాలపై స్పష్టంగా వివరించాలని అన్నారు. ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉంచుకోవాలని, దశాబ్ది వేడుకల ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫీ రికార్డు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, ఎం.పి. ఓ లు, ఏ. ఓ.లు, ఏ. ఈ. ఓలు, , తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏండ్లుగా అంధకారంలో 'ఉడతనేనిగుంపు'

**-వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ లేక ఇబ్బందులు**

**-పట్టణానికి చెంతనే ఉన్న అభివృద్ధి శూన్యం**

**-ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**మణుగూరు**

దేశానికి పల్లెలే పట్టుగొమ్మలని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన మాటను అధికారం చేపట్టిన నాయకుల నోటి నుండి వచ్చే పలుకులు మనం వింటూనే ఉంటాం. కానీ వాటిని ఆచరణలో పెట్టడం మాటలు చెప్పినంత సులభం కాదని ప్రజలు గ్రహిస్తుంటారన్న సంగతి వారికి తెలిసిందే. అయిన ప్రజా ప్రతినిధులు ప్రజల ఓట్ల కోసం హామీలు ఇస్తూ మాటలతో కాలం వెళ్లదీస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ ప్రతి పక్షాలపై దుమ్మెత్తిపోసి పబ్బంగడుపుకోవడం అలవాటుగా మారింది. ఇదంతా ఎందుకంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గానికి అయుపట్టు దినదినాభివృద్ధి చెందుతున్న మణుగూరు పట్టణానికి కూతవేటు దూరంలో సమితి సింగారం గ్రామపంచాయితీలోని ఉడుతనేనిగుంపు కు కనీస వసతులు లేక అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. 30



ఇయర్స్ ఇండస్ట్రీ అని ఓ కమిడియన్ సినిమాలో పవర్ ఫుల్ డైలాగ్ వాడిన చందంగా అక్కడ గ్రామస్తులు 30 సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నాం. వీధి లైట్లు, రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్న అవి చెత్తబుట్ట దాఖలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.30 ఏండ్లుగా చిమ్మ చీకటిమణుగూరు మండల పరిధి, సమితి సింగారం గ్రామ పంచాయితీలోని ఉడతనేని గుంపుకు అనుకోని 220 కేవీ సబ్ స్టేషన్ ఉంది. అయిన అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా 30 ఏండ్లుగా వీధి లైట్లు లేక చిమ్మచీకటిలో వుంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సరైన రహదారులు లేక రాత్రిపూట బయటకు పోవాలంటే విష సర్పాల బారినపడతమని గ్రామస్థులు భయబ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలు, క్రిమి కిటకాలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు.

## మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం

**మంథని**

ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నిండా ముంచుతోందని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాదాడి శ్రీనివాస్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ పెద్దపెల్లి జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెండే రాజయ్య లు ఆరోపించారు. ధాన్యం తూకం విషయంలో జరుగుతున్న మోసాలకు, లారీల కొరతతో జాప్యానికి నిరసిస్తూ మంథని నియోజకవర్గం లోని ఐకెపి సెంటర్లలో, మార్కెట్ కమిటీలలో ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఉన్నాయని, ఒక దిక్కు వర్షాకాలం ప్రారంభం అవుతున్నదని మరి రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు చూస్తూ ఉంటూ రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందని వారు పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ నుండి 22వరకు జరిగే టిఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న ప్రేమ తెలంగాణ రాష్ట్ర రైతుల మీద లేదా అని తెలుగుదేశం పార్టీ తరపున ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదవెన ఓదెలు యువత అధ్యక్షులు బడుగు మహేష్ మట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేరు కుల సంఘ భవనానికి భూమి పూజ

**మంథని**

మంథని పట్టణ మేరు కుల సంఘ భవనానికి తమ్మ చెరువు కట్ట వీధిలో శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. శుక్రవారం రోజున వేద పండితుడు మత్స శివప్రసాద్ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యవచనం, నవగ్రహాల పూజ, భూమి పూజ కార్యక్రమాన్ని వేదోక్తంగా నిర్వహించారు. పెండ్యాల తిరుమలయ్య మల్లేశ్వరి, గూడూరి రాజేందర్ సూరమ్మ, రాపర్తి సంతోష్ లక్ష్మి, మంతెన శంకరయ్య తార, మాడిశెట్టి సంతోష్ విజయలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ ను నిర్వహించారు. మేరు కులస్తుల ఐక్యత కోసం, ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం కోసం, మేరు కుల ఆత్మ గౌరవం కోసం ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వికే రవి లతో పాటు మేరు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్ న్యూ రికార్డ్

**హైదరాబాద్ :**

సీఎం కేసీఆర్ మరో అరుదైన ఫీట్ సొంతం చేసుకోనున్నారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా పార్టీ స్థాపించిన ఆయన తెలుగు సీఎంలలో అరుదైన ఘనత సొంతం చేసుకోనున్నారు. ఏకబిగిన రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లు పాలించి ఈ ఘటన సాధించిన తొలి తెలుగు సీఎంగా చరిత్ర పుటల్లో నిలిచారు. ఇప్పటి వరకు మొత్తం 24 మంది తెలుగు సీఎంలలో ఎవరికి దక్కని కీర్తి గులాబీ బాస్ సొంతం చేసుకున్నారు.జూన్ 2తో రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు పూర్తవుతుంది. రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఆయనే తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2014 జూన్ 2న తెలంగాణ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. 2023 జూన్ 2తో తొమ్మిదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మూడు విడతల్లో 13 ఏళ్ల 247 రోజులు సీఎంగా ఉన్నారు. కానీ ఏకబిగిన ఆయన సీఎం కొనసాగింది 8 ఏండ్ల 256 రోజులు మాత్రమే. సో ఈ లెక్కన తెలుగు సీఎంలలో కేసీఆర్ మాత్రమే ఎక్కువ రోజులు కంటిన్యూగా సీఎంగా పని చేసి నయా రికార్డు సృష్టించారు.

## వైకాపా భారీ ర్యాలీ

**కడప**

వైయస్ అవినాష్ రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో వైయస్సార్ జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ధర్మం గెలుస్తుంది న్యాయం నిలుస్తుంది అనే ప్రకార్డులతో భారీ ఎత్తున వైసిపి శ్రేణులు ర్యాలీలో పాల్గొనడం జరిగింది. అనంతరం రాచమల్లు శివాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది. మరోవైపు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో యువగళం రెండు రోజుల పర్యటన జరుగుతున్న పరిస్థితుల్లో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వ్యాపారస్తుల సమావేశానికి సాయంత్రం హాజరుకానుండడంతో ప్రొద్దుటూరు రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

## పిచ్చికి పరాకాష్ట టీడీపీ మేనిఫెస్టో

**తిరుపతి**

చంద్రబాబు లాంటి చీటర్ దేశంలో మరొకరు లేరని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా విమర్శించారు.తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ? తమ పాలన చూసి చంద్రబాబుకు నవ నాడులు చిట్లి పోయాయంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీడీపీ ఛార్జ్?షీట్?ను ఆమె పిచ్చికి పరాకాష్టగా అభివర్ణించారు.600 హామీలు ఇచ్చి, ఆరు హామీలు కూడా నెరవేర్చని వ్యక్తి చంద్రబాబని, ముఖ్యమంత్రి సంతకాలకు విలువ లేకుండా చేశారంటూ దుమ్మెత్తి పోశారు. ఆస్తి కోసం కుటుంబీకులను వేధించిన వ్యక్తి బోండా ఉమా అన్నారు. అమ్మఒడి పథకాన్ని ఎగతాళి చేసి, ఇప్పుడు మళ్లీ ఆ పథకం ఎందుకు మేనిఫెస్టోలో పెట్టారో చంద్రబాబు చెప్పాలన్నారు. నాలుగు తరాలు గుర్తు పెట్టుకునే విధంగా జగన్ నాలుగేళ్ల పాలన సాగిందన్నారు. 15 ఏళ్లు సీఎంగా కొనసాగి, తీరా ఇప్పుడు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తాను అంటే టీడీపీని నమ్మేవారు ఎవరూ లేరని రోజా అన్నారు.

## ఓఆర్ఆర్ పై కేటీఆర్ కు స్వాగత బ్యానర్లు

**హైదరాబాద్ :**

విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ వస్తున్న తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఘన స్వాగతం పలుకుతూ ఓఆర్ఆర్ పై స్వాగత బ్యానర్లు వెలిశాయి. వెల్కమ్ టు డైనమిక్ లీడర్ కేటీఆర్ అంటూ ఆ పార్టీ నాయకుడు అలిశెట్టి అరవింద్.. ఔటర్ రింగ్ రోడ్డుపై బ్యానర్లను ఏర్పాటు చేయించారు. లండన్, అమెరికా దేశాలలో పర్యటించి 42 వేలకు పైగా ఉద్యోగ కల్పన తో తిరిగి వస్తున్న మంత్రి కేటీఆర్ కు స్వాగతం పలుకుతూ ఈ బ్యానర్లు ఏర్పాటు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే ధ్యేయంగా సాగింది కేటీఆర్ పర్యటన. బ్రిటన్, అమెరికా పర్యటన వేళ పలు ప్రపంచ దిగ్గజ సంస్థలను కలిశారు కేటీఆర్. వాళ్లంతా ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు కూడా కేటీఆర్ పేర్కొన్నారు. దాదాపు రూ.5800 కోట్లకుపైగా పెట్టుబడులను ప్రకటించినట్టు తెలుస్తోంది. మరికొన్ని సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని మరికొన్ని రోజుల్లో స్పష్టం రానుంది.కేటీఆర్ తన సమవేశం 80కిపైగా బిజినెస్ సమావేశాలు నిర్వహించారు. పలు బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. అనేక మందితో వ్యక్తిగతంగా భేటీ అయ్యారు. తెలంగాణలో ఉన్న వనరులు, అనుకూల పరిస్థితులను వారికి వివరించారు. ఇక్కడ ఇప్పటికే ఉన్న సంస్థల పురోగతిని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వాళ్లకు వివరించారు.తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని భావించిన సంస్థలు హైదరాబాద్ సహా కరీంనగర్ ఇతర నగరాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపాయి. ఈ పర్యటనలో వచ్చిన సంస్థలతో దాదారు నలభై వేలకుపైగా ఉద్యోగాలు రానున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.

## రాజేష్ ది ఆత్మహత్యే

**హైదరాబాద్ :**

హైదరాబాద్ శివారు హయత్ నగర్‌లో అనుమానాస్పద రీతిలో లభ్యమైన రాజేశ్ మృత దేహం, గవర్నమెంట్ టీచర్ ఆత్మహత్య కేసులో కీలకమైన విషయాలను పోలీసులు కనుగొంటున్నారు. తాజాగా దర్యాప్తులో సంచలన విషయాలు బయటికి వచ్చాయి. వారి మరణానికి దారి తీసిన పరిస్థితులు ఏంటి? వారిద్దరి మధ్య ఏం జరిగింది? ఎందుకు ఇద్దరూ చనిపోవాలని అనుకున్నారు? లాంటి వివరాలు, ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు స్పష్టమైన ఆధారాలను సేకరించారు. దర్యాప్తు ఓ కొలిక్కి రావడంతో ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నట్టుగానే పోలీసులు తేల్చారు. వారిద్దరి ఫోన్లలో ఉన్న సమాచారం సహా, సీసీటీవీ కెమెరాల ఆధారంగానూ పోలీసులు ఆధారాలు సేకరించారు. పూర్తి వివరాలతో పోలీసులు కేసును ఛేదించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గవర్నమెంట్ టీచర్ కు, రాజేశ్ కు ఏడాదిన్నర క్రితం పరిచయం ఏర్పడింది. ఓ మిస్డ్ కాల్ వీరిద్దరినీ కలిపింది. ఆ పరిచయం వ్యక్తిగత విషయాలు చెప్పుకొనే వరకూ వెళ్లింది. దాంతో ఆమెపై రాజేశ్ విపరీతమైన ప్రేమను పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమె తన ప్రైవేటు ఫోటోలను కూడా రాజేశ్‌కు పంపించింది. అప్పుడప్పుడూ ఆమెను చూసేందుకు రాజేశ్ ఇంటి చుట్టూ తిరిగేవాడు. ఇద్దరి వ్యవహారం అక్రమ సంబంధానికి సైతం దారి తీసింది. రాజేశ్ ప్రవర్తనతో ఆ గవర్నమెంట్ టీచర్ విపరీతమైన ఒత్తిడికి లోనైంది. ఈ విషయం ఇంట్లో తెలియడంతో ఆమె మరింత డిప్రెషన్ కు గురైంది. ఈ నెల 24న వారు ఇద్దరూ చివరిసారి కలుసుకొని పురుగుల మందు తాగి చనిపోవాలని నిర్ణయించుకున్నారు. హయత్ నగర్‌లోని ఒక దుకాణంలో రాజేశ్ పురుగుల మందు కొనుగోలు చేశాడు. ఈ నెల 24న ఇంటికి వెళ్లిన తర్వాత ఆమె పురుగుల మందు తాగింది. రాజేశ్ కూడా అదే రోజు పురుగుల మందు తాగాడు. టీచర్‌ను ఆమె భర్త నాగేశ్వరరావు ఆసుపత్రిలో చేర్పించాడు. అలా చికిత్స పొందుతూ ఈ నెల 29న మృతి చెందింది. మరోచోట రాజేశ్ శవం స్థానికులకు లభ్యం అయింది.

## రెజర్లకు మద్దతుగా మహాపంచాయితీ

**న్యూఢిల్లీ:**

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన మహిళా రెజ్లర్లకు వివిధ వర్గాల నుంచి మద్దతు లభిస్తోంది. రెజ్లర్లకు మద్దతుగా భారత రైతు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రాకేష్ తికాయత్ గురువారం యూపీలోని అలీఘఢ్‌లో రైతుల మహాపంచాయత్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మహాపంచాయత్ నేపథ్యంలో అలీఘఢ్‌లో పెద్దసంఖ్యలో పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బ్రిజ్ భూషణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో చేపట్టిన రెజ్లర్ల నిరసనలో వినేష్ పోఘట్, సాక్షి మాలిక్,భజరంగ్ పునియా వంటి ప్రముఖ రెజ్లర్లు పాల్గొన్నారు. మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని, ఆయన తన పదవికి రాజీనామా చేయాలని గత కొద్దినెలలుగా రెజ్లర్లు డిమాండ్ చేస్తున్నారు.తమ డిమాండ్లను పరిష్కరించకుంటే మెడల్స్‌ను గంగా నదిలో విసిరేసి ఇండియా గేట్ వద్ద ఆమరణ దీక్ష చేపడతామని రెజ్లర్లు హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను తోసిపుచ్చిన బ్రిజ్ భూషణ్ సింగ్ ఆరోపణలను నిరూపిస్తే తాను ఉరి వేసుకునేందుకు సిద్ధమని పేర్కొన్నారు. మరోవైపు తాను నార్కో అనాలిసిస్ టెస్ట్‌కు సిద్ధమని ఆయన చెబుతున్నారు.

## కర్ణాటకలో కుప్పకూలినఎయిర్ క్రాఫ్ట్

**బెంగళూరు :**

కర్ణాటకలోని చామ్‌రాజ్‌నగర్‌లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కి చెందిన ట్రైనర్ ఎయిర్ క్రాఫ్ట్ కుప్ప కూలింది. కూలగానే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో అందులో ఇద్దరు పైలట్‌లు ఉన్నారు. ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయని, సురక్షితంగా ఉన్నారని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారికంగా ప్రకటించింది. బెంగళూరుకు 136 కిలోమీటర్ల దూరంలో ఉన్న చామ్‌రాజ్‌నగర్‌లో రొటీన్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఉన్నట్టుండి పంట పొలాల్లో కూలిపోయింది. ఈ క్రాష్‌కి కారణమేంటన్నది మాత్రం ఇంకా తేలలేదు. ప్రస్తుతం దీనిపై విచారణ చేపట్టనున్నట్టు అధికారులు వెల్లడించారు."కిరణ్ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ మకాలి గ్రామంలోని చామ్‌రాజ్‌నగర్ వద్ద పంటపొలాల్లో కుప్ప కూలింది. ప్రమాద సమయంలో ఇద్దరు పైలట్‌లు ఉన్నారు. వీరిలో ఓ మహిళా పైలట్ కూడా ఉన్నారు. ఇద్దరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదానికి కారణమేంటో విచారణ జరపుతాం"ఆర్మీ హెలికాప్టర్లు, చాపర్‌లు కూలిపోతున్న ఘటనలు ఈ మధ్య కాలంలో పెరిగిపోయాయి. గతంలో జమ్ముకశ్మీర్‌లో ఓ చాపర్ కూలిపోయి ఓ పైలట్ మృతి చెందాడు. ఇటీవల మరోసారి ఇలాంటి దుర్ఘటనే జరిగింది. రాజస్థాన్‌లోని హనుమాన్‌మార్గ్‌లో ఆర్మీ హెలికాప్టర్ కుప్ప కూలింది. సూరత్‌గర్ నుంచి టేకాఫ్ అయిన చాపర్...కాసేపటికే కూలిపోయింది. పారాచూట్ సాయంతో పైలట్ సహా కో పైలట్ కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే...ఆ చాపర్ ఓ ఇంటిపై కూలడం వల్ల ఆ ఇంట్లోని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఏడాది జనవరిలోనూ సుఖోయ్, మిరేగ్ విమానాలు కుప్ప కూలిన ఘటనల్లో ఓ పైలట్ ప్రాణాలు కోల్పోయాడు. రాజస్థాన్‌లోనే భరత్‌పూర్‌లో జరిగిందీ ఘటన. మధ్యప్రదేశ్‌లోనూ మొరెనా ప్రాంతంలో ఓ ఆర్మీ హెలికాప్టర్ కూలింది. ఏప్రిల్‌లో కొచ్చిలో కోస్ట్ గార్డ్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఇలా తరచూ ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి.

## రాహుల్ మరోసారి పెగాసెస్ పై సంచలన వ్యాఖ్యలు

**న్యూయార్క్ :**

అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ మోదీ సర్కార్‌పై వరుస పెట్టి విమర్శలు చేస్తున్నారు. ప్రధాని మోదీ దేవుడికైనా ఉపదేశాలివ్వగలడు అంటూ సెటైర్లు వేసిన ఆయన...ఇప్పుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌లో వ్యాపారవేత్తలతో సమావేశమైన ఆయన...మళ్లీ పెగాసస్ వైరస్ ప్రస్తావన తీసుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్‌కి గురవుతోందని తెలిసినా ఏమీ చేయలేకపోయానని స్పష్టం చేశారు. స్టార్టప్‌ల ప్రతినిధులతో పాటు ఎంటర్‌ప్రెన్యూర్స్‌తో మాట్లాడిన రాహుల్....ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో పాటు కొత్త టెక్నాలజీల గురించి ప్రస్తావించారు. డేటాని గోల్డ్‌తో పోల్చిన ఆయన..ఇండియా ఈ విషయంలో ఎంతో సామర్థ్యాన్ని సాధించిందని తెలిపారు. ఇదే సమావేశంలో బిగ్‌డేటా,మెషీన్ లెర్నింగ్ ఎక్స్‌పర్ట్స్‌తోనూ చర్చించారు. డేటా భద్రత విషయంలో కొన్ని లొసుగులున్నాయని, కేంద్రం వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. డేటా ప్రొటెక్షన్‌కి కచ్చితమైన నిబంధనల అవసరముందని అభిప్రాయపడ్డారు. "ప్రపంచమంతా ఇప్పుడు డేటా చుట్టూనే తిరుగుతోంది. ప్రస్తుతానికి ఇదే బంగారం. ఈ విషయంలో భారత్ చాలా రిచ్‌గా ఉంది. కాకపోతే...ఆ డేటాకి భద్రత లేకుండా పోతోంది. పెగాసస్ వైరస్ ఇందుకు ఉదాహరణ. నా ఫోన్ ట్యాపింగ్‌కి గురవుతోందని నాకు అర్థమైపోయింది. నా ఐఫోన్ ట్యాప్ అయింది. ఒకవేళ ప్రభుత్వమే అధికారికంగా నీ ఫోన్‌ని ట్యాప్ చేయాలని ఫిక్స్ అయితే...ఏమీ చేయలేం. నా ఫోన్ ట్యాప్ అయినప్పుడు నాకిదే అర్థమైంది. అయినా...ఈ విషయంలో నేను ప్రభుత్వంతో యుద్ధం చేయదలుచుకోలేదు. ట్యాప్ చేస్తే చేయనివ్వండి. అప్పుడు నేనేం చేస్తున్నానో ప్రభుత్వానికి ఓ క్లారిటీ వస్తుంది"ఈ వ్యాఖ్యలు చేసిన వెంటేన రాహుల్ చేసిన పనికి హాల్‌లోని వాళ్లంతా ఆశ్చర్యపోయారు. ఆ తరవాత నవ్వుకున్నారు. ట్యాపింగ్ గురించి ప్రస్తావిస్తూ ఉన్నట్టుండి తన ఐఫోన్ తీసి "హలో మిస్టర్ మోడీ" అని అన్నారు. పరోక్షంగా మోదీయే తన ఫోన్ ట్యాప్ చేయిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు రాహుల్. ఇదే సమావేశంలో అనర్హతా వేటు గురించీ మాట్లాడారు. "ఓ పరువు నష్టం కేసులో ఇంత పెద్ద శిక్ష పడ్డ వ్యక్తిని నేనొక్కడినే అనుకుంటా. ఎంపీగా అనర్హత వేటు వేశారు. అయినా...నాకు పొలిటికల్‌గా ఇది చాలా మంచి చేసింది"శాన్‌ఫ్రాన్సిస్కోలో ఓ యూనివర్సిటీలో ఔఖీఎ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రధాని మోదీ సర్కార్‌పైనా విమర్శలు చేశారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడాన్నీ ప్రస్తావించారు. ఇందుకు పార్టీ అనుసరించిన వ్యూహాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. 2024 ఎన్నికల్లోనూ ఇదే స్ట్రాటెజీతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈ భేటీలో పలు ప్రశ్నలు ఎదుర్కొన్న రాహుల్...విపక్షాల ఐక్యతపైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. "ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఓడించడం పెద్ద కష్టమైన పనేం కాదు. కాకపోతే...ప్రతిపక్షాలన్నీ ఓ పద్ధతి ప్రకారం ఒక్కటవ్వాలి. బీజేపీలోనూ కొన్ని లొసుగులున్నాయి. వాటిని పట్టుకోగలిగి, ప్రతిపక్షాలు సరైన విధంగా ఒక్కటి కాగలిగితే సులువుగానే ఆ పార్టీని ఓడించొచ్చు. కర్ణాటక ఎన్నికల్లో ఏం జరిగిందో చూశారుగా. బీజేపీతో నేరుగా పోరాడాం. గెలిచాం. కానీ...అందుకు మేం ఫాలో అయిన మెకానిజం ఏంటో అందరూ అర్థం చేసుకోలేకపోతున్నారు. భారత్ జోడో యాత్ర ప్రభావం ఆ ఎన్నికలపై స్పష్టంగా కనిపించింది. అక్కడి ఎన్నికల్లో కాంగ్రెస్ కన్నా బీజేపీ 10 రెట్లు ఎక్కువగా ఖర్చు పెట్టింది అంటూ కామెంట్ చేశారు

## హిజ్రా హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

**కోనసీమ**

జిల్లాలోని ఆలమూరు మండలం జొన్నాడలో హత్యకు గురైన హిజ్రా ఆనంద్ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజమండ్రి రూరల్ ధవలేశ్వరానికి చెందిన పాత నేరస్తులు, రౌడీ షీటర్లు కేతా భరత్, వీలు కళ్యాణ్, సింగంపల్లి కార్తికేయను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆనందితో భరత్‌కు ఉన్న విభేధాలు నేపథ్యంలో హత్య జరిగింది. స్నేహితులైన నలుగురు మద్యం సేవించి పథకం ప్రకారం హిజ్రా ఆనందిని చాకుతో మెడ కోసి హత్య చేశారు. భరత్‌కు వ్యతిరేకంగా ఆనంది తప్పుడు ప్రచారం చేస్తున్నాడనే కోపంతో స్నేహితుల సహాయంతో హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాషా మీడియాకు అరెస్ట్ వివరాలు తెలిపారు.

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ కు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్ :**

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను తిరిగి నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు టీఎస్‌పీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ప్రకారం జూన్ 11న ప్రిలిమ్స్ పరీక్ష పరీక్ష నిర్వహించనుంది. అభ్యర్థులకు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి, బయోమెట్రిక్ ధ్రువీకరణ తర్వాతే అనుమతించేలా ఏర్పాట్లు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అభ్యర్థులపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో నియామక నిబంధనల ప్రకారం పరీక్ష తేదీకి వారం రోజులు ముందుగా పరీక్ష కేంద్రాలను పేర్కొంటూ హాల్‌టికెట్లు జారీ చేసేందుకు కమిషన్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తోంది. ఇది మరో రెండు రోజుల్లో ముగియనుంది. గ్రూప్-1 హాల్‌టికెట్లు జూన్ 3 లేదా 4న అందుబాటులోకి రానున్నాయి. ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించనున్నారు.సర్వీస్ కమిషన్ పరీక్షల్లో ఇక నుంచి ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కమిషన్ నిబంధనల ప్రకారం భవిష్యత్తులో ఎలాంటి పరీక్షలు రాయకుండా డిబార్ చేయాలని నిర్ణయించింది. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసుతో సంబంధాలున్న 50 మందిని రెండు రోజుల వ్యవధిలో కమిషన్ డిబార్ చేసిన సంగతి తెలిసిందే. పరీక్ష కేంద్రాల్లో అల్లరి చేసినా, ఎలక్ట్రానిక్ పరికరాలతో పట్టుబడినా పోలీసు కేసులతో పాటు చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.తెలంగాణ గ్రూప్ -1 పరీక్షకు సంబంధించి మొత్తం 503 పోస్టులకు 3,80,202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో పోస్టుకు సగటున 756 మంది చొప్పున పోటీపడుతున్నారు. గ్రూప్-1 ప్రకటనలో మొత్తం 503 పోస్టుల్లో మహిళలకు



225 కేటాయించారు. వీటికి 1,51,192 మంది దరఖాస్తు చేయగా.. ఒక్కో పోస్టుకు సగటున 672 మంది పోటీపడుతున్నారు. ప్రిలిమినరీ పరీక్ష నుంచి ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్ పరీక్షకు అభ్యర్థులను ఎంపికచేస్తారు.తొలుత అక్టోబరు 16న జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 2.85 లక్షల మంది హాజరయ్యారు. ఐతే టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేశారు. తిరిగి జూన్ 11న తిరిగి నిర్వహిస్తున్నారు. ఐతే లీకేజీ వ్యవహారం నేపథ్యంలో కమిషన్ ఈసారి పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు సన్నాహాలు చేస్తోంది. దీంతో పరీక్షల నిర్వహణ కోసం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పోస్టును సృష్టించి, ఐఏఎస్ అధికారికి బాధ్యతలను టీఎస్‌పీఎస్సీ అప్పగించింది. గ్రూప్-1 రాత పరీక్ష ప్రక్రియను ఈ ప్రత్యేక విభాగం పర్యవేక్షణలో జరుగుతుంది.గ్రూప్-1 ప్రిలిమినరీకి ఏర్పాట్లు మొదలుపెట్టిన టీఎస్‌పీఎస్సీ, నాఓఖీ విధానంలోనే పరీక్ష!తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే. దీంతో పరీక్ష నిర్వహణపై నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్టయింది. దీంతో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 11న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తేదీకి వారం రోజుల ముందుగా హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచనున్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ఓఎంఆర్ విధానంలోనే నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది.















Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950